తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : రద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
12 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 93
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## కేసీఆర్ అవినీతిపై కాంగ్రెస్ మౌనం



## బీజేపీ అధికారంలో ఉంటే అంకుశం దింపేది

### కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

రంగారెడ్డి,
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటోందని సిఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేయడం సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యం కావడం లేదన్నారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకుని వచ్చారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే కేసీఆర్ అంతు చూసేటోళ్లమని అన్నారు. అంకుశం సినిమాలో రాంరెడ్డికి పట్టిన గతే కేసీఆర్ కుటుంబానికి

-మిగతా 2 లో



## నేరస్థులకు పోలీసులంటే వణుకు పుట్టాలి

ఈ ఏడాదిలోగా మరో 35వేల ఉద్యోగాల భర్తీ

- పటిష్టంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్
- పోలీసింగ్‌తో పాటు.. అవినీతి భరతం పట్టాల్సిందే
- మూసీ ఆక్రమణలు సమూలంగా తొలగిస్తాం
- పేదలకు మరోచోట డబుల్ ఇళ్లు ఇస్తాం
- చెరువుల ఆక్రమణదారులను జైలుకు పంపిస్తాం
- హైడ్రాపై విమర్శలను సహించేది లేదు
- ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌లో సిఎం రేవంత్ ఉద్ఘాటన

హైదరాబాద్ ప్రభుత్వ ఉద్యోగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది పూర్తి అయ్యేలోపు మరో 35 వేల ఉద్యోగాలు ఇవ్వాలని ప్రజాపాలన ప్రభుత్వం

-మిగతా 2 లో



## వరదలతో రాష్ట్రంలో అపార నష్టం

- ప్రభుత్వం అప్రమత్తతో నష్ట నివారణ
- వేగంగా తీసుకున్న చర్యలతో తగ్గిన ప్రాణనష్టం
- కేంద్రబృందానికి వివరించిన సిఎస్ శాంతికుమారి
- సచివాలయంలో ఫోటో ప్రదర్శన తిలకించిన కేంద్రబృందం

హైదరాబాద్
ఇటీవలి వరదలకు తెలంగాణలోని పలు ప్రభావిత ప్రాంతాలలో సంభవించిన వరద నష్టాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర బృందానికి నివేదించారు. కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో

-మిగతా 2 లో



## హిమాచల్‌లో గంజాయి సాగు నిర్ణయం

### ఇంతకన్నా సిగ్గుచేటు మరొకటి ఉండదు

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కేటిఆర్

హైదరాబాద్,
హిమాచల్ ప్రదేశ్‌లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ.. గ్యారంటీలు అంటూ ప్రజలపై పథకాల వర్షం కురిపించింది. తీరా ఎన్నికల్లో గెలిచాక.. ఆర్థిక నష్టాల కారణంగా హామీలను తీర్చడం భారంగా మారింది.. దీంతో హిమాచల్ లోని కాంగ్రెస్ సర్కార్ గంజాయి సాగుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గంజాయి సాగు ద్వారా ఏడాదికి రూ.2000 కోట్లు సమకూరుతాయని అంచనా వేసింది.. హిమాచల్ ప్రదేశ్‌లో గంజాయి సాగు చేయాలన్న నిర్ణయంపై శాసనసభలో చర్చ

-మిగతా 2 లో



## 262 అక్రమ నిర్మాణాలు నేలమట్టం

### 23 ప్రాంతాల్లో కూల్చివేతలతో 111.72 ఎకరాల భూమి స్వాధీనం

### ప్రభుత్వానికి నివేదించిన హైడ్రా

హైదరాబాద్, అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములను, చెరువులను పరిరక్షించేందుకు రంగంలోకి దిగిన హైడ్రా.. ఆక్రమణదారుల నుంచి ఇప్పటి వరకు వంద ఎకరాలకుపైగా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు

-మిగతా 2 లో



## తెలుగు రాష్ట్రాల్లో వరదనష్టంపై నివేదిక

### నివేదికను అమిత్‌షాకు అందించిన శివరాజ్

న్యూఢిల్లీ, తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్

-మిగతా 2 లో



## మార్చికల్లా 4వేల మెగావాట్ల ఉత్పత్తి

- భూ నిర్వాసితులకు తక్షణ పరిహారం
- ప్లాంట్ వరకు నాలుగులేన్ల రహదారి నిర్మాణం
- యాదాద్రి పవర్ ప్లాంట్ పనులపై మంత్రుల సమీక్ష



నల్లగొండ,
యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్టు కోసం భూమి కోల్పోయిన వారిని మనం గౌరవించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మహోన్నత ఆశయం కోసం వారు భూమిని త్యాగం చేశారు. ప్రాజెక్టు ప్రారంభమయ్యేలా అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దామరచర్లలోని యాదాద్రి పవర్‌ప్లాంట్ ఆయల్ సింకరైజేషన్ పరిశీలించిన అనంతరం సమీక్ష సమావేశం

-మిగతా 2 లో




## 17న తెలంగాణ విమోచన దినోత్సవం

### ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహణ

### ప్రకటన విడుదల చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటన చేసింది. నిజాం రాజు కబంధ హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి 1948 సెప్టెంబర్ 17వ తేదీన విమోచనం కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించేవారు. ఒక్కో ప్రభుత్వ హయాంలో ఒక్కో పేరుతో నిర్వహించేవారు. విలీనం అని

-మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463

# నేరస్థులకు పోలీసులంటే వణుకు పుట్టాలి

(మొదటి తరువాయి)

నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు నెలల్లోనే 30వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తుచేశారు. బుధవారం తెలంగాణ అకాడమీలో ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ... శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్ఐలకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. ఈ సన్నివేశం మీతో పాటు నాకు కూడా మధుర జ్ఞాపకం అని అన్నారు.

హైడ్రా పనితీరు భవిష్యత్ కార్యచరణపై ముఖ్యమంత్రి సంచలన కామెంట్స్ చేశారు. ఆక్రమణదారులను అవసరమైతే జైలుకు పంపించేందుకు కూడా వెనుకాడబోమన్నారు. ముందుగానే మేల్కొంటే మాత్రం మంచిదని సూచించారు. హైదరాబాద్‌లో జరిగిన పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి హైడ్రాపై కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయని తెలిపారు. వరదలతో పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని అందుకే ప్రక్షాళన చేపట్టినట్టు తెలిపారు. చెరబట్టిన వారి నుంచి హైడ్రాతో చెరువులను విడిపిస్తున్నామన్నారు. అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడబోమన్నారు. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదులుకోవాలని ఆక్రమణదారులకు ఆఫర్ ఇచ్చారు. లేకపోతే చెరువులలోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి తీరుతామని హెచ్చరించారు. నాలాల ఆక్రమణలను నిరభ్యంతరంగా కూల్చేస్తామన్న రేవంత్... ఆక్రమణలు తొలగించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. మూసీ నాలాల్లో ఉన్న

శాశ్వత నివాసదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. నివాసితులైన 11వేల మందిలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని భరోసా కల్పించారు. ఎఫ్టీఎల్, బఫర్



జోన్ పరిధిలో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇకపోతే తెలంగాణ సాధించుకున్న తరువాత విద్యార్థుల్లో, ఉద్యమకారుల్లో , ప్రజల్లో ఎంతో అసంతృప్తిగా ఉందని.. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కొత్తగా నియమించి ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామన్నారు. తెలంగాణలో అవలక్షణాలతో డ్రగ్స్ బానిసలయ్యారన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. పోలీస్ ఉంటే ఉద్యోగం కాదు.. ఇది ఎమోషన్ , బాగోద్వేగం.. డ్రగ్స్ , గంజాయి, సైబర్ క్రైమ్‌పై మీరు బలంగా పని చేస్తారని మీ పై పూర్తి విశ్వాసం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణాలో పెట్టుబడులు తీసుకురావడంతో పాటు ప్రజల కుల వృత్తులను ఆదుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. దేశ చరిత్రలోనే 18 వేల కోట్లు రూపాయలు కడుపు కట్టుకొని రైతుల అకౌంట్లలో జమ చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, రుణమాఫీతో రైతన్నల కళ్లల్లో ఆనందం చూస్తున్నామన్నారు. పేదల పట్ల ప్రభుత్వం మానవతా ధోరణితో వ్యవహరిస్తుందని, 11 వేల మంది బాధితులకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ పోలీస్ అకాడేమి నుండి ఈరోజు 547 సబ్ ఇన్స్‌పెక్టర్లు పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారిలో 145 మంది మహిళా ఎస్ఐలు, 402 మంది పురుషులు ఉన్నారు. 547 లో 401 మంది సివిల్ ఎస్ఐలు ఉన్నారు. అలాగే 547లో 472 మంది గ్రాడ్యూట్స్, 75 మంది పోస్ట్ గ్రాడ్యుఎట్స్ ఉన్నారు. వీరిలో 248 మంది ఎస్ఐలకు బీ టెక్ బ్యాక్ గ్రౌండ్ ఉంది. పరేడ్ కమాండర్‌గా మహిళా ఎస్ఐ పల్లి బాగ్యశ్రీ వ్యవహరించారు. ట్రైనింగ్ పూర్తిచేసుకున్న వారిలో అత్యధికంగా 26 నుంచి ముప్పై వయసు గల అభ్యర్థులు ఉన్నారు. 283 మంది 26 నుంచి 30 సంవత్సరాల వయసు కలవారు శిక్షణ పొందారు. అలాగే 182 మంది 25 ఏళ్ళ లోపు వయసున్నవారు సబ్ ఇన్స్‌పెక్టర్లుగా శిక్షణ పొందారు. లా అండ అర్డర్ పరిరక్షణలో పోలీసులదే కీలక పాత్ర అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పోలీసులపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, పోలీస్ స్కూల్ ఏర్పాటుకు 50 ఎకరాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ గంజాయిపై పోలీసు సిబ్బంది ఉక్కుపాదం మోపుతున్నామన్నారని ప్రశంసించారు. ప్రజల అవసరాలు తీర్చేవిధంగా కాంగ్రెస్ ప్రజాపాలన చేస్తోందని స్పష్టం చేశారు. గత సర్కార్ హయాంలో టిఎస్ పిఎస్ సిలో లీకేజీలు జరిగాయని, నిరుద్యోగల అసంతృప్తితోనే ప్రజాపాలన వచ్చిందని రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రేవంత్ వివరించారు. టిఎస్ సిపిఎస్ పై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవని, గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి వచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు వరసగా ఇస్తున్నామని వివరించారు. ఇదే వేదికపై నుంచి పోలీసులకు వరాలు ప్రకటించారు. పోలీసుల పిల్లల కోసం రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించ బోతున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఒకటి వరంగల్‌లో రెండోది నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో 50 ఎకరాల్లో పోలీసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే రెండేళ్లలో హైదరాబాద్‌లో పోలీస్ స్కూల్ ప్రవేశాలు మొదలు పెట్టేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీసు ఉద్యోగమనేది బాధ్యతమాత్రమే కాదని... భావోద్వేగమని అన్నారు. తెలంగాణను పునర్నిర్మించి, భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు రేవంత్.

# 262 అక్రమ నిర్మాణాలు నేలమట్టం

(మొదటి తరువాయి)

వెల్లడించింది. జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 23 ప్రాంతాల్లో 262 అక్రమ నిర్మాణాలను కూల్చివేసి 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. హైడ్రా గత రెండు నెలలుగా చెరువులు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. నిబంధన లకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను ఎక్కడా ఉపేక్షించకుండా నేలమట్టం చేస్తోంది. రామ్‌నగర్ మణెమ్మ గల్లీలో 3, గగన్ పహాడ్ అప్పా చెరువులో 14, అమీన్‌పూర్ పెద్ద చెరువు పరిధిలో 24, మాదాపూర్ సున్నం చెరువులో 42, దుండిగల్ కత్వా చెరువు పరిధిలో 13 అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు హైడ్రా వెల్లడించింది. అత్యధికంగా అమీన్‌పూర్‌లో 51 ఎకరాలు, మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. హైడ్రాకు ఐపీఎస్ అధికారి రంగనాథ్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. దీనికి ప్రత్యేక పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ డీజీపీ కార్యాలయం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులు ఆక్రమణల కూల్చివేత కోసం పనిచేయనున్నారు. దీంతో హైడ్రా చర్యలు వేగవంతం కానున్నాయి.

# మార్చికల్లా 4వేల మెగావాట్ల ఉత్పత్తి

(మొదటి తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూ నిర్వాసితులకు పరిహారం సత్వరమే చెల్లించాలని అధికారులను ఆదేశించారు.

2025 మార్చి కల్లా యాదాద్రిలో 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడమే టార్గెట్‌గా పెట్టుకోవాలన్నారు. కూలీలను పెద్ద ఎత్తున తీసుకోవాలని సూచించారు. పవర్ ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా ఇతర అవసరాలకు నాలుగు లైన్ల ప్రత్యేక రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు. దామచర్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ పనులపై జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతో డిప్యూటీ సీఎం, మంత్రులు బుధవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి రివ్యూ మీటింగ్ నల్గొండ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు పవర్ ప్లాంట్ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు. వచ్చే మార్చి లోపు పవర్ ప్లాంట్ నుంచి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు మంత్రులు ఆదేశించారు.

మహోన్నత ఆశయం కోసం భూమిని త్యాగం చేసి.. ప్రాజెక్టు కోసం భూమి కోల్పోయిన వారిని గౌరవించాలని.. భూ నిర్వాసితులకు పరిహారం సత్వరమే చెల్లించాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. ప్రాజెక్టు ప్రారంభమయ్యే లోగా అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. కూలీలను పెంచి, పవర్ ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా, ఇతర అవసరాలకు 4 లైన్ల ప్రత్యేక రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మంత్రులు చెప్పారు.

# 17న తెలంగాణ విమోచన దినోత్సవం

(మొదటి తరువాయి)

ఒకరు, విమోచనం ఇంకొకరు.. విద్రోహ దినం అని రకరకాల పేర్లతో పిలిచే వారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమైక్యత దినోత్సవంగా నిర్వహించింది. ప్రజా పాలన దినోత్సవంగా 17వ తేదీన నిర్వహిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆ రోజున మంత్రులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల్లో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే నేతల పేర్లను విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థల ఆఫీసులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేయాలి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ రాష్ట్రంలో 1945లో రైతుల తిరుగుబాటు ప్రక్రియ మొదలైంది. వెట్టి చాకిరీ, భగీలా, లెవీ విధానం, జాగీర్దార్లపై తిరుగుబాటు ప్రారంభమైంది. 1947లో భారత దేశానికి స్వాతంత్యం వచ్చింది. తెలంగాణ మాత్రం నిజాం పాలనలో మగ్గుతోంది. బ్రిటిష్ ఇండియాలో ఉన్న భూభాగాన్ని మాత్రమే బ్రిటిష్ వారు అప్పగించారు. సంస్థానాలు దేశంలో కలవాలా లేదా అనే నిర్ణయాన్ని వాటికే వదిలేశారు. దాంతో నిజాం రాజు భారతదేశంలో కలిసేందుకు అంగీకరించలేదు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చొరవతో నిజాం రాజు తొకముడిచారు. 1948 సెప్టెంబర్ 17వ తేదీన నిజాం రాజు కబంధ హస్తాల తెలంగాణ రాష్ట్రనికి విముక్తి కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించేవారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటన చేసింది.

# కేసీఆర్ అవినీతిపై కాంగ్రెస్ మౌనం

(మొదటి తరువాయి)

పట్టేదన్నారు. కేసీఆరే దశమ గ్రహం... నవగ్రహాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వరదలతో జనం అల్లాడుతుంటే కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రజలు కేసీఆర్‌కు 'నో ఎంట్రీ బోర్డు' పెట్టేశారని... ఇగ రీ ఎంట్రీ కలే అంటూ విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారంటీలపై డైవర్ట్ చేసేందుకే హైడ్రా పేరుతో 'హైడ్రామా' లాడుతున్నరని మండిపడ్డారు. దేశ ప్రజలారా... కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగండని అంటూ పిలుపునిచ్చారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేసిన డివిజన్ కార్యకర్తలను తాను సన్మానిస్తానని... ఈసారి జీహెచ్ఎంసీ మేయర్ బీజేపీదే అంటూ ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి పోటీ చేయడం తథ్యమన్నారు. లౌకికవాదులారా.... జైనూర్ ఘటనపై నోరెందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. హిందూ పండుగలపై ఆంక్షలు పెడుతుంటే ఎందుకు స్పందించరని అడిగారు. జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించని వాళ్లు తన దృష్టిలో భారతీయులే కాదన్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా కేంద్రమంత్రి విరుచుకుపడ్డారు. రాహుల్.... క్విట్ ఇండియా అంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాలకు వెళ్లి భారత ఎన్నికల వ్యవస్థను విమర్శిస్తావా? అంటూ మండిపడ్డారు. రిజర్వేషన్లపై నోటికొచ్చినట్లు మాట్లాడతావా అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరదలతో రాష్ట్రంలో అపార నష్టం

(మొదటి తరువాయి)

చర్చలు జరిపింది. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం రాష్ట్ర పర్యటనకు వచ్చింది. అతి తక్కువ సమయంలో వాతావరణ శాఖ అందించిన హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం వలన ప్రాణనష్టం తగ్గించగలిగామని సిఎస్ తెలియజేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు క్రమం తప్పకుండా పరిస్థితిని సమీక్షించి, వరద, పునరావాస, సహాయక చర్యలను పర్యవేక్షించారని సి.ఎస్ కేంద్ర బృందానికి తెలియ జేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రితో పాటు మరో ఇద్దరు రాష్ట్ర మంత్రులు హుటాహుటిన ఖమ్మం చేరుకొని సహాయక కార్యక్రమాలను వేగవంతం చేశారని, ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగానికి వరద సహాయం, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి నిధులు వెంటనే విడుదల చేశామని సి.ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను ఉదారంగా రూపొందించాలని సి.ఎస్ కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్‌డిఆర్ఎఫ్‌తో సమానంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సి.ఎస్ తెలియజేశారు. ప్రత్యేక బృందాలకు శిక్షణ, ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లలో ఔఆఓం మద్దతు కావాలని సి.ఎస్ కేంద్ర బృందాన్ని కోరారు.

# హిమాచల్‌లో గంజాయి సాగు నిర్ణయం

(మొదటి తరువాయి)

నిర్వహించింది. కమిటీ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయంపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేస్తూ ట్వీట్ చేశారు. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం నియంత్రిత పద్ధతిలో గంజాయిసాగు చేయాలని నిర్ణయించడాన్ని తప్పుబట్టారు. గ్యారెంటీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో గంజాయి సాగు చేయించేందుకు సిద్ధపడటం సరికాదన్నారు. ఇంతకన్నా సిగ్గుమాలిన చర్య ఇంకోటి ఉండదని దుయ్యబట్టారు. గ్యారంటీలు అమలు చేయలేక గంజాయి సాగు చేయమంటారా?.. ఇది మీ పార్టీ జాతీయ విధానమా అంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్.. రాహుల్ గాంధీని ప్రశ్నించారు. ముందుగా.. గంజాయి సాగు చేయాలని నిర్ణయించిన తర్వాత.. రెవెన్యూ శాఖ మంత్రి జగత్ సింగ్ నేగి నేతృత్వంలో శాస్త్రవేత్తలు, ఉద్యానవన నిపుణులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పీకర్ ఒక కమిటీని ఏర్పాటు చేశారు. తాజాగా, కమిటీ నివేదిక శాసనసభలో ప్రవేశపెట్టగా ఏకగ్రీవ ఆమోదం పొందింది. దీనికి ప్రతిపక్ష బీజేపీ సభ్యులు కూడా మద్దతు ఇవ్వడం విశేషం.. అయితే, ఇదే విషయాన్నిఃఖా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుబట్టారు. ఇదేనా మీ పార్టీ జాతీయ విధానమా అంటూ ట్విటర్ వేదికగా రాహుల్ గాంధీని ప్రశ్నించారు కేటీఆర్..

# తెలుగు రాష్ట్రాల్లో వరదనష్టంపై నివేదిక

(మొదటి తరువాయి)

సింగ్ చౌహాన్ వివరించారు. బుధవారం న్యూఢిల్లీలో వరద నష్టానికి సంబంధించిన ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అందజేశారు. ఈ విషయాన్ని మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఎడ తెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో వరద నీరు పోటెత్తింది. దీంతో తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కృష్ణా జిల్లా అతలాకుతలమయ్యాయి. దీంతో ఆ యా జిల్లాలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. దాంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. నేపథ్యంలో ఆ యా రాష్టాల్లోని ఆ యా జిల్లాల్లో ఇటీవల కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా పర్యటించారు. ముంపు ప్రాంతాల్లో సైతం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలుగు రాష్టాల్లోని ముఖ్యమంత్రులతో కేంద్ర మంతి చౌహాన్ భేటీ అయ్యారు. వరద నష్టంపై ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి నివేదిక అందజేశారు. రోవైపు తెలుగు రాష్టాల్లో వరద సాయం కింద రూ. 3,300 కోట్ల తక్షణ సాయన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సాయాన్ని వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపింది. ఇంకోవైపు ఈ వరద విపత్తుపై తెలుగు రాష్టాల్లోని వివిధ ఉద్యోగ సంఘాలు సైతం స్పందించాయి. టాలీవుడ్ పరిశ్రమకు చెందిన పలువురు నటీనటులు సైతం భారీగా ఆర్థిక సాయాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# బునాదిగాని చెరువును మినీ రిజర్వాయర్ గా మార్చాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
బునాదిగానిచెరువును మినీ రిజర్వాయర్ గా మార్చి గోదావరి జలాలతో నింపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్,చేశారు.మూసీ ప్రక్షాళన బునాది గాని,భీమలింగం కాలువల్లోకి గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర రెండో రోజు పైల్వాన్ పురం గ్రామంలో బునాది గాని చెరువును పరిశీలించారు.బునాది గాని కాల్వ పైభాగం నుండి వెళ్తున్న కాలేశ్వరం ప్రాజెక్టు కాలువకు తూమును ఏర్పాటు చేసి బునాది గాని చెరువును గోదావరి జలాలతో నింపాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే గోదావరి జలాలను అందించేందుకు ప్రణాళికల రూపొందించాలని స్థానిక భువనగిరి, ఆలేరు,తుంగతుర్తి అధికార పార్టీ ఎమ్మెల్యే లు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు బునాదిగాని చెరువులో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలని కోరారు అదేవిధంగా కాలువ ఆక్రమణకు గురికాకుండా ప్రభుత్వం సర్వే చేయించి కాపాడాలన్నారు.బునాదిగాని కాలువ నీరు వస్తున్న కాలువ లెవలింగ్ సక్రమంగా లేదన్నారు వెంటనే కాలువను వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు 2006లో ప్రారంభమైన బునాది గాని కాలువ 18 సంవత్సరాలు అవుతున్న పూర్తి చేయలేకపోయారన్నారు 98 కిలోమీటర్లు కాలువను ఇప్పటి వరకు కేవలం 34 కిలోమీటర్లు మాత్రమే పూర్తి చేశారన్నారు 18 సంవత్సరాల్లో కేవలం 34 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు 269 కోట్లను కేటాయిస్తే కాలువ పూర్తి అవుతుందని ప్రభుత్వం ప్రతిప్రాదనలు గతంలో పంపిన నేటికి నిధులు విడుదల చేయలేదన్నారు ఇటివల నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భువనగిరి లో జరిగిన సమావేశంలో కాలువ పూర్తి చేస్తామని చెప్పారు తప్ప నిధులు మంజూరు పై ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోటార్ సైకిల్ యాత్ర బృంద సభ్యులు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దాసరి పాండు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,గడ్డం వెంకటేష్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లిముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక శ్రీశైలం రెడ్డి,తుర్కపల్లి సురేందర్,అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్,వలిగొండ మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి భిక్షపతి,స్థానిక నాయకులు బంధారపు దనుంజయ్య,రేపాక ముత్యాలు, రాగీరు కృష్ణస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## కేంచ రాజమణి కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం :**
కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన కేంచ మొగిలి భార్య కేంచ రాజమణి ఇటీవల బైక్ పై నుండి జారిపడి మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుమారులు రాధాకృష్ణ, సూర్యకుమార్,లను పరామర్శించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి సమ్మయ్య గౌడ్ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు. ఈ పరామర్శలో వీరితోపాటు సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, చిలువేరు సాయి గౌడ్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, చాగంటి రాము, గంధసిరి సోమన్న, మోడం రాజు,షేక్ జానీ, మహమ్మద్ సైదులు, చిట్టె కుమార్,కందల శ్రీకాంత్,రఫీ,సింగని వేణు తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన యుగేందర్ గౌడ్ కి ఘన సన్మానం

### -యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం.



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన యుగేందర్ గౌడ్ ని కలిసి సన్మానించిన యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పూసకూరి లింగస్వామి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చిన్నపాక నరేందర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు శ్యామల సాయికుమార్ యూత్ కాంగ్రెస్ నాయకులు పబ్బు శివ ఓర్సు మనోజ్ కుమార్ బత్తిని మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ని మర్యాదపూర్వంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పత్రికా విలేకరులు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై యుగేందర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు తరంగాలు పత్రిక విలేకరి బల్గూరి వెంకట్ రెడ్డి తొలి అడుగు పత్రిక విలేకరి దంతూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## నూతన ఎస్సై రాజేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన

### -కాంగ్రెస్ నాయకులు...



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
చెన్నారావుపేట నూతన ఎస్సై గా బాధ్యతలు తీసుకున్న రాజేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎస్సై కి పూల బొకే అందించి, శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్,తప్పెట రమేష్. బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్,మాజీ సర్పంచ్ బద్రు నాయక్. తోటి పావని,రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమిరుద్దీన్, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు నరసయ్యగౌడ్,తిరుపతి రెడ్డి, బాలు నాయక్, నరసింహ, ఏరియా నాయక్,రాజశేఖర్, కుమార్,బోడ శీను, కుమారస్వామి,కోరే కుమారస్వామి, కొండే కుమారస్వామి, నరసింహా రాములు,శ్రీనివాస్ రెడ్డి,తోట రాము,చెవ్వ వెంకన్న,కర్ణాకర్. కుమారస్వామి, వీరన్ననాయక్,విజేందర్,వెంకన్న,యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్,మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ పాయజ్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు శోభన్,కుమార్, నాని,శివ, ప్రశాంత్తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను విజయవంతం చేయాలి..

### -ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగానీ రాజీరు...



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 16న నర్సంపేట పట్టణలోని అంబేద్కర్ సెంటర్లో నిర్వహించు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగానీ రాజీరు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు హాజకావాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రూ.25వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఉప్పునూతల లింగమూర్తి, రాజు, ముత్యాలు, లక్ష్మారెడ్డి,సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రంజిత్ రెడ్డి పరామర్శ



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
నెక్కొండ మండలంలోని సాయి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన బండారుపల్లి శ్రీనివాసరావు, చెంచారావు తండ్రి బ్రహ్మయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి బ్రహ్మయ్య భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,డైరెక్టర్దొడ్డ విజయ్,తాళ్లూరి నరసింహస్వామి,ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లా ఒడియా తిరుమల్,చల్ల పాపిరెడ్డి, సాయి రెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్. రవి,సురేష్,కుమార్, లావుడియా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు

# పంపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

### -పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు,వరద ప్రభావంతో దెబ్బతిన్న వడ్డెర కాలనీ బాధిత15 కుటుంబలకు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, ఈ పంపిణీ కార్యక్రమానికి మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ పాల్గొని బాధితులకు ఒక నెల సరిపడా నిత్యవసర సరుకులు అందజేయడం చేయడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద వల్ల నష్టం వాటిల్లిన కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించాలని తక్షణమే వారికి నష్టపరిహారం చెల్లించాలని అలాగే రైతులకు నష్టం వాటిల్లిన పంటలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఎటువంటి ఆంక్షలు లేకుండా తక్షణమే చెల్లించాలని అన్నారు. అనంతరం గ్రామంలో ఇటీవలే బైక్ పై నుండి పడి మృతి చెందిన కేంచ రాజమణి, కుటుంబాన్ని మరియు కల్పగురి రవి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందిచడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండలం పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుభాషిని దుర్గేష్, మాజీ జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, బుర్ర కుమార్ స్వామి, వంగాల అశోక్, అర్పణపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ జానీ, గంధసిరి సోమన్న, మోడం రాజు, ,ఉమ్లా నబిసాబ్, సైదులు,మోడం వెంకన్న,శ్రీకాంత్, రాము,



వేణు, రఫీ, కిషన్, చిన్నరాయుడు, సురేష్, సాంబయ్య, పాలుగోన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా ఉపాధ్యక్షులుగా వోమ సంతోష్.

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా వోమ సంతోష్,గారిని నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు, గుడిబోయిన గోపికృష్ణ, తెలియజేశారు. ఈ సందర్భంగా వోమ సంతోష్, మాట్లాడుతూ తన యొక్క నియమకానికి తోడ్పడిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా సంఘం యొక్క బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.


## దీక్షకుంట్ల గ్రామంలో ఎరువుల దుకాణం ప్రారంభం



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**

నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఏర్పాటు చేసిన ఎరువుల కేంద్రాన్ని నెక్కొండ మాజీ పి ఏ సి హెచ్ మారం రాము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల వైస్ చైర్మన్ మొండే వెంకన్న,నెక్కొండ మండల మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,డైరెక్టర్ కొయ్యడి వెంకన్న, సహారపు శీను,తేజవత్ గోపి, లౌడియా యాకూబ్. పోరండ్ల రామచందర్,రెడ్డబోయిన కుమార్. సింగారపు కమలమ్మ, పి ఏ సి ఎస్ . సీఈవో మోడెం సురేష్,రావుల భాస్కర్ రెడ్డి, అలకుంట్ల సురేందర్,ఓంకార్, అనంతగిరి సూరయ్య, తోట యాకయ్య, ముడుసు కనకయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యూత్ సెక్రటరీ జనరల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం బిఆర్ఎస్ పార్టీ యూత్ సెక్రెటరీ జనరల్ యాస మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి .

## వైద్యాధికారుల ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ, బ్రూణ హత్యలు, బేటీ బచావో బేటీ పడావో పైన అవగాహన

### -ధన్యవాదాలు తెలిపిన గ్రామీణ సుశ్రుత వైద్యుల సంఘం

**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 10 వ తారికు మంగళవారం రోజున మోత్కూర్ పట్టణ కేంద్రంలోని వై జె ఫంక్షన్ హాల్ లో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మోత్కూర్ , గుండాల , అడ్డగుడూర్ , ఆత్మకూరు(ఎం) మండలాల్లో గ్రామీణ వైద్యులుగా పని చేస్తున్న గ్రామీణ వైద్యులకు జిల్లా వైద్యశాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్ , డెమో అధికారి మధుసూదన్ రెడ్డి , సి డి పి ఓ జ్యోత్స్న , మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ప్రవీణ్ కుమార్ , డాక్టర్ హేమంత్ కుమార్ ల ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ , బ్రూణ హత్యలు , భేటి బచావో భేటి పడావో గురించి అవగాహన కల్పించిన సందర్భంగా వారికి ఆత్మకూరు(ఎం)మండలం తరుపున ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల కోశాధికారి గడ్డం అశోక్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రచార కార్యదర్శి గుర్రం మల్లేష్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగీ బెదిరించిన తీరుపై ఖండించిన ఆర్టిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**



ములుగు జిల్లా డిపార్ట్మెంట్ ఇరిగేషన్ సీఎండి ప్రభుత్వ ఉద్యోగి విలేకరులపై ఆర్టిఐ కార్యకర్తలపై మాట్లాడిన తీరు వాడు వీడు బిడ్డ ఒక ప్రభుత్వ ఉద్యోగి వెంటనే అరెస్టు చేస్తాను అని భయభ్రాంతులకు మాట్లాడిన తీరుపై అతని లాంగ్వేజ్ పై తీవ్రంగా ఖండిస్తూ తను ఓ కిందిస్థాయి ఉద్యోగాన్ని మరిచి కలెక్టర్ గారి పేరు చెప్పుతు ఆర్డర్ పాస్ చేస్తే కలెక్టర్ గారు వెంటనే స్పందించినట్లు తనకింద కలెక్టర్ కార్యాలయం ఉన్నట్లు అతని మాటల తీరు ఒక ప్రభుత్వ ఉద్యోగి కలెక్టర్ కార్యాలయంలోకి వస్తే తిరిగి వెళ్ళరు అంటూ తను వార్నింగ్ ఇస్తూ మాట్లాడిన తీరు క్రమశిక్షణ చర్యలు హద్దు మేరీ ప్రవర్తిస్తే .స్వేచ్ఛ భంగం కలిగించిన హక్కుల భంగం కలిగించిన వారిపై చట్టపరమైన శాఖ పరమైన చర్యలు తీసుకోక తప్పదు ఇది ఇలా ఉండగా మరో ఇరిగేషన్ అధికారి చేలకల పెల్లి నరసింహస్వామి ఒక విలేఖరి అయినా గిరిజన బిడ్డ అమృత్ నాయక్ తో మాట్లాడిన తీరు సోషల్ మీడియాలో రికార్డ్ వైరల్ అయిన విషయంపై జెసిబి సాయంతో తన ఇల్లు కూలగొడతా పెట్రోల్ పోసి అంటిస్తా అంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్న ఆ ప్రభుత్వ ఉద్యోగిపై వెంటనే పై అధికారులు చట్టపరమైన క్రమశిక్షణ తీసుకొని ఏ ప్రభుత్వ ఉద్యోగునై న తన ఆస్తులను గాని తన ఉద్యోగరీత్యా ఉద్యోగం ఎలా వచ్చిందో ప్రశ్నించే హక్కు కల్పించిన మన రాజ్యాంగాన్ని మరిచి మాట్లాడుతున్న అధికారులు .సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చని ఒక ప్రభుత్వ అధికారులకు అవగాహన లేకపోవడం వారు మాట్లాడిన తీరుపై తీవ్రంగా ఖండిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ఆర్టిఐ కార్యకర్తల పైన విలేకరి మిత్రుల పైన మాట్లాడిన తీరును క్షమాపణ చెప్పాలి లేకుంటే రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యాలయం కు 1000 మంది ఆర్టిఐ కార్యకర్తలతో సమాచారాన్ని ఒకేసారి అడిగి ఈ విషయాన్ని హైకోర్టులో లోకాయుక్తలో పిటిషన్ దాఖలు చేసి ఆ ప్రభుత్వ ఉద్యోగి గతంలో అవినీతి పాల్పడ్డ విషయాన్ని బహిర్గతం చేసి విధులనుండి తొలగించి ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుంది...ప్రభుత్వ ఉద్యోగి అవినీతి పాల్పడ్డ విషయాన్ని బహిర్గతం చేయడానికి నిన్న 10/9/2024 తేదీన ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వరంగల్ సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి,నర్సంపేట ఇంచార్జ్ జాటోత్ యాకుబ్,దుగ్గొండి మండల అధ్యక్షుడు అమరేందర్, చెన్నారావుపేట అధ్యక్షుడు గోపి శ్రీనివాస్ రెడ్డి,మామిండ్ల రమేష్, శివకుమార్,రాజు ఆర్టిఐ 2005 ద్వారా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తులు,కోరిన పూర్తి సమాచారాన్ని ఇచ్చి వచ్చిన సాక్షాలతో విధులనుండి తొలగించి,ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుంది.

## అవంతిపురం గణనాథుడికి ప్రత్యేక పూజలు..!



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం కొండపై కొలువు దీరిన శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత..శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల...వరసిద్ధి వినాయకుని ఆలయంలో గణనాథుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం బొప్పన రామకోటేశ్వరరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదవ రోజు జరిగిన పూజా కార్యక్రమం అనంతరం బొప్పన రత్నగిరి రావు ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సత్యనారాయణ చౌదరి, చిమట మదర్, పద్మ, కమిటీ సభ్యులు సుధీర్ బాబు,రవి, లక్ష్మణ్, వీరయ్య, భరత్, గోపి, సైదులు, అభిలాష్, కిషోర్, పద్మ, సైదులు, సాయి, గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలలో అన్నదాన కార్యక్రమం



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**



పద్మశాలి సంఘ భవనం నందు నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.సామల ఉపేందర్-పద్మ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి హాజరవ్వగా తరాల వీరేష్ యాదవ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల నర్సయ్య, కోశాధికారి మామిడాల శ్రీనివాస్,సహాయ కార్యదర్శి అనుమాండ్ల సమ్మయ్య,పట్టణ అధ్యక్షుడు చిట్యాల వీరన్న,కోశాధికారి మిడతనపల్లి ప్రకాష్,యూత్ అధ్యక్షుడు చెలమల్ల కిరణ్,భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు సామల రమేష్, గౌరవ అధ్యక్షులు సామల నర్సయ్య,కార్యవర్గ సభ్యులు సామల లక్ష్మీనారాయణ, మాధకుమార్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, దాసరి ప్రభాకర్, దాసరి సుధాకర్ ,బొద్దుల జనార్దన్, బొద్దుల వీరస్వామి, బొద్దుల సతీష్, మాదా కుమారస్వామి, బత్తుల వీరన్న, బత్తుల కృష్ణమూర్తి, గడ్డం సంతోష్ ,సామల నాగేశ్వరరావు, సామల మల్లేష్,సామల శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అమరవీరులకు నివాళులర్పించిన వన ప్రేమికుడు

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**



జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నెక్కొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ సెంటర్లో నాడు నాటిన మొక్కలు విచ్చినామైనందున నేడు సంరక్షణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెక్కొండ మండల కేంద్రంలో నేను నాడు నాటిన మొక్కలు కొన్ని వృక్షాలు అయినవి. ప్రజలకు పశు పక్షిజాతులకు మంచి వాతావరణం గాలి నీడ ఫలములు అందిస్తున్నవి నేను గమనిస్తున్న ఆనంద పడుచున్నాను. కానీ భావితరాలకు ఉపయోగపడే విధంగా వటవృక్షాలు కావాలని భగవంతుని వేడుకుని అటవీ సంపదను కాపాడేందుకు ప్రాణాలర్పించిన అటవీ అమరవీరులకు జాతీయ మహానంది అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఘన నివాళు లర్పించారు.

## శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమానికి దాత రేణుక దేవి హాస్పిటల్ డాక్టర్ రాఘవేంద్ర గౌడ్ సహకారంతో రామాలయం దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయవంతంగా నిర్వహించడం జరిగింది.శివాజీ యువజన సంఘం ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోనగిరి నవీన్,కుంభం వెంకటరమణారెడ్డి, నిరుడు బాను, బుంగమట్ల శ్రీను, మాటూరి శివకుమార్, శిష్టి సతీష్, సాయికుమార్, గంగదారీ విక్రమ్, తమ్మల పవన్, బుంగమట్ల మహేష్, చిన్న మహేష్, కూర సాయి,తమ్మళ్ల మహేందర్,మాటూరి గణేష్,ఆమనగంటి కార్తీక్,కూర శ్రీరామ్, కౌశిక్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పల్లెర్ల పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాల బహుకరణ

**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన కీ.శే.గుర్రం కమలమ్మ ,వెంకటయ్యల జ్ఞాపకార్థం వారి మనవడు గుర్రం సంపత్ (రైల్వే ఉద్యోగి )పాఠశాల లైబ్రరీకి సుమారుగా 60 రకాల కథల పుస్తకాలు బహుకరించారు. అదేవిధంగా పుస్తకాల కోసం అల్మరా కొనేటందుకు 5000 రూపాయల నగదు అందజేశారు . విద్యార్థులు క్రమశిక్షణతో చక్కగా చదువుకోవాలని అభిలాషించారు. విద్యార్థుల అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గుర్రం సంపత్ ని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పల్లె శంకర్ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్ రెడ్డి, త్యాగరాజా చారి, పి. శేఖర్ ,జే .రవీందర్ పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# దివంగత ఉర్దూ జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
ప్రభుత్వం ద్వారా వచ్చిన లక్ష రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందచేసిన వరంగల్ ఉర్దూ జర్నలిస్ట్ నాయకులుటియూడబ్లుజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు కమిటీకి కృతజ్ఞతలు తెలిపిన దివంగత జర్నలిస్ట్ యూసుఫ్ షరీఫ్ కుటుంబ సభ్యులు వరంగల్ లో గత మూడు దశాబ్దాలుగా ఉర్దూ జర్నలిస్టుగా సేవలందించి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన వరంగల్ చార్ బౌళి ప్రాంతానికి చెందిన సీనియర్ ఉర్దూ జర్నలిస్టు యూసుఫ్ షరీఫ్ కుటుంబ సభ్యులకు, ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం ఒక లక్ష రూపాయలు చెక్ వచ్చే విధంగా సహాయ సహకారాలు అందించిన టియూడబ్లుజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షుడు సాజిద్ పాషా, తోటి వరంగల్ ఉర్దూ జర్నలిస్టులకు యూసుఫ్ షరీఫ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా మాట్లాడుతూ మృతుడు యూసుఫ్ షరీఫ్ కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం లక్ష రూపాయలు రావడానికి సహాయపడిన టియూడబ్లుజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎ మాజిద్, జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ కి, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు తెలంగాణ అధ్యక్షులు విరహత్ అలి, వరంగల్ డిపిఆర్ఓ అయూబ్ ఆలి, రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి మధు, టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా సెక్రెటరీ ఎంఎ నయీం, కోశాధికారి ఎండి అమీర్ ఖాన్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, సెక్రెటరీ సదయ్య, కార్యవర్గ సభ్యులు ఎండి నయీం పాష కి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. యూసుఫ్ షరీఫ్ కుటుంబం చాలా పేదరికంగా ఉన్నందువల్ల, యూసుఫ్ షరీఫ్ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉర్దూ జర్నలిస్టుల కమిటీ సహాయ పడుతుందని ప్రభుత్వం నుండి వచ్చే డబల్ బెడ్ రూమ్ లో కూడా మేము మాట్లాడి ఇప్పించేలా పనిచేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషాతో పాటు, కోశాధికారి ఎండి. అమీర్ ఖాన్, సలహాదారులు ఇస్మాయిల్ జబి, ఉపాధ్యక్షులు ఎండి అక్రమ్, ఉపకార్యదర్శి ఎండి రియాజొద్దీన్, ఆర్గనైజర్ సెక్రెటరీ యాహియా జాబ్రీ, కార్యవర్గ సభ్యులు ఎండి బాబర్, ఎండి బషీర్, మహమ్మద్ అజాజ్, సీనియర్ జర్నలిస్టులు అక్తర్ హుస్సేన్, హుస్సేన్ పాషా, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ నయీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## లింగాపురం గ్రామంలో పోషకాహార వేడుకలు



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ**
పోషణమాసం సందర్భంగా లింగాపురం గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహర వేడుకలు ఘణంగా నిర్వహించినట్టు ఐసీడీఏస్ సూపెర్వైసర్ కే రాధ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతు గర్భిణీలు, బాలింతలు పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని అలాగే అన్ని రకాల ఆకుకూరలు,కూరగాయలు, పండ్లు తీసుకోవడం వలన రక్తహీనతకు గురికాకుండా ఉంటారని బాలామృతం వల్ల చాలా ఆరోగ్యం ప్రయోజనాలు ఉన్నాయని తల్లులకు వివరించారు గర్భిణీలు,బాలింతలు,పిల్లలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత,ప్రధానోపాధ్యాయులు సురేష్,తెలుగు ఉపాధ్యాయురాలు పద్మ, అంగన్వాడీ టీచర్స్ ఊర్మిళ,హేమలత,ఆశా వర్కర్ అరుణ,వివో అధ్యక్షురాలు ఎలుగోయ శ్రీలత,కార్యదర్శి మూగల సారమ్మ,ఆయాలు శారద,తేజ,గర్భిణీలు, బాలింతలు,తల్లులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషివల్లే యాదాద్రి మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతులు





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదాద్రి మెడికల్ కాలేజి ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంతోషం వ్యక్తం చేశారు.మెడికల్ కాలేజ్ ఏర్పాటు కావడం శుభసందర్బం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక కృషి వల్ల యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదాద్రి మెడికల్ కాలేజ్ ఏర్పాటు కాబోతుంది.యాదాద్రి మెడికల్ కాలేజిలో ఈ అకాడమిక్ సంవత్సరంలో 50మంది విద్యార్థులతో ప్రారంభం కాబోతోంది.ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ కి ప్రత్యేక ఆదేశాలు జారీచేసింది. కాగా కొన్ని రోజుల క్రితమే యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండాగేతో కలసి పరిశీలించడం జరిగింది.

## వలిగొండ నుండి కాటేపల్లి వరకు డబుల్ రోడ్డుకు 32 కోట్ల నిధులు మంజూరు

**-నిధులు మంజూరు చేసిన రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మెయిన్ రోడ్డు నుండి కాటేపల్లి వరకు దాదాపు 15 కిలోమీటర్లు వరకు గాను 32 కోట్ల వ్యయంతో డబల్ రోడ్డు నిర్మాణమునకు పైళ్ల మల్లారెడ్డి ఎన్నారై అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్డు భవనాలు మరియు సినీ ఫోటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని డబుల్ రోడ్డు నిర్మాణం గురించి కోరడం జరిగింది. సంబంధిత అధికారులకు చెప్పి వెంటనే రోడ్డు మంజూరు చేయడం జరిగింది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మరియు ఎంపీ చామల్ కిరణ్ కుమార్ రెడ్డి కి మరియు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.


## గుండ్లగూడెంలో పలువురిని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో మరియు ఆలేరు మండల పరిధిలోని గుండ్లగూడెం గ్రామంలో పలువురిని కలిసి పారమర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్. వారి వెంట ఆలేరు మున్సిపల్ చేర్మెన్ వస్పరి శంకరయ్య ఆలేరు పట్టణ మండల పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,గంగుల శ్రీనివాస్ యాదవ్,మరియు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డిపై ఫైర్ అయిన టీడబ్ల్యూసిడిసి చైర్ పర్సన్ బండ్రు శోభారాణి



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
మహిళలను అవమానిస్తే చెప్పు దెబ్బల పాలవుతావు.పార్టీ పిరయింపులమీధ మాట్లాడే నైతిక అర్హత లేని పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ. పెళ్ళాం పిల్లలని అడ్డం పెట్టుకొని గెలిచిన వ్యక్తివి నువ్వు. మహిళల గురించి మాట్లాడే ముందు నీ ఇంట్లో నీ తల్లి,నీ భార్య,నీ బిడ్డ కూడా మహిళలే అని గుర్తుపెట్టుకో కబర్ధర్ కౌశిక్. చీర ,గాజులు మాకు కాదు పంపేది బిఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్ కి పంపు. నువ్వు బయటకు వచ్చి తెలంగాణ మహిళలకు బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే చెప్పు దెబ్బలు తింటవ్ పాడి కౌశిక్ రెడ్డిని బలి పశువుగా వాడుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ. నీ రాజకీయ పుట్టుక ఎక్కడ మొదలైందో గుర్తు చేసుకోవాలని హెచ్చరిస్తున్నా అని అన్నారు.

## గుండ్లగూడెంలో పలు కుటుంబాలను పరామర్శించిన గొంగిడి మహేందర్ రెడ్డి





**తరంగాలు న్యూస్ ,ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలో బుధవారం రోజు పలు కుటుంబాలను పరామర్శించిన గొంగిడి మహేందర్ రెడ్డి 1) ఇటీవల అకాల మరణం చెందిన చెక్కిల పరశురాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం నింపడం జరిగింది. 2) కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురైనటువంటి బింగి నరేష్ గౌడ్ నీ పరామర్శించి వారికి మనోధైర్యం నింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండ్లగూడెం టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం బుధవారం తూర్కపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దేశ్య నాయక్ నిర్వహించగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, బీజేపీ పార్టీ నుండి శత్రు నాయక్ లు పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకులు ఓటు నమోదు చేయించు కోవాలని, ఓటు హక్కు ఉన్నవారు ఒక చోట నుండి మరో చోటుకు మార్పు చేసుకోవాలి అనుకుంటే ఫారం 8 నింపి బూత్ లెవెల్ ఆఫీసర్ కి ఇవ్వాలని తగు సలహాలు సూచనలు ఇచ్చారు.

## కోర్టుకు హాజరైన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని గవర్నమెంట్ హాస్టల్లో వైష్ణవి, భవ్య యాదవ్ ఉరిబెట్టుకొని చనిపోయినప్పుడు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ ఆధ్వర్యంలో భువనగిరి హైవేను దిగ్బంధం చేసిన కేసులో భువనగిరి కోర్టుకు హాజరై వస్తున్న జాతియ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, మోడీ రాందేవ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి భాషాబోయిన నవీన్ యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షుడు భాషబోయిన ప్రదీప్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కోలాట కోలలు పంపిణీ చేసిన మస్కు లత నరేందర్ దంపతులు



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని అంగడి వద్ద హనుమాన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు పద్మావతి డయాగ్నోస్టిక్ సెంటర్ యజమాని మస్కు లత నరేందర్ దంపతులు కోలాట కోలలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మస్కు నరేందర్ మాట్లాడుతూ మా నాన్న కీర్తి శేషులు మస్కు పోషయ్య జ్ఞాపకార్థం కోలాట కోలలు మహిళలకు పంపిణీ చేశామని అన్నారు విగ్నేశ్వరుని ఆశీస్సులు అందరి మీద ఉండాలని కోరుకుంటున్నాము అన్నారు .ఈ కార్యక్రమంలో హనుమాన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు , భక్తులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ సభ్యులుగా రాపోలు జయప్రకాష్ ని నియమించిన సీఎంకి, మంత్రులకి ధన్యవాదాలు తెలిపిన ఏలూరి సుదర్శన్



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డ , పీసీసీ ప్రధాన కార్యదర్శి రాపోలు జయ ప్రకాష్ ని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులుగా నియమించిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి , ఉత్తమ్ కుమార్ రెడ్డికి , తుమ్మల నాగేశ్వరరావు కి , కొండా సురేఖ కి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలిపారు .

## శ్రీ విఘ్నేశ్వర ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
శివనగర్ 35 డివిజన్ శ్రీ విఘ్నేశ్వర ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కానుగంటి స్వామి ఆధ్వర్యంలో అన్నప్రసాదం వితరణ జరిగింది. ఇట్టి కార్యక్రమం కి 35 డివిజన్ మాజీ కార్పొరేటర్ దిడ్డి నాగరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనుమాండ్ల నగేష్ మధ్యర్ల రామ్మూర్తి , బొమ్మగాని మోహన్, మెరుగు శ్రీకాంత్ , గంగుల సురేష్, కళ్లెపు వంశీ, మెరుగు ప్రశాంత్, మోటపోతుల అభి, బొమ్మ గాని యజ్ఞేత్ , నాకిన బోయిన సంతోష్, బొల్లోజు కిరణ్, రాగి వేణుగోపాల్, రాగి వెంకటేశ్వర్లు , రాగి దామోదర్, సోమ శ్రీనివాస్ , గొల్లని దుర్గయ్య, చెన్నూరి సమ్మయ్య , కురిమేళ దేవేందర్ , నాగపురి నరేష్ , కొంక భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.
ఇట్టి కార్యక్రమానికి అన్నదాన ప్రసాద వితరణ చేసినటువంటి కొడమల్ల సంపత్ కు శ్రీ విఘ్నేశ్వర అసోసియేషన్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## మిత్రుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ:**
మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ. 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన ఉప్పుల సుగుణ ఇటీవల అనారోగ్యముతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న మృతురాలి చిన్న కుమారుడు ఉప్పుల వీరస్వామి తో ఎస్. ఎస్.సీ 1995-96 బ్యాచ్ చెన్నారావుపేట లో చదువుకున్న తోటి మిత్రులు బుధవారం స్నేహితుడితోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో ఎస్. ఎస్.సీ 1995-96 బ్యాచ్ బొంత రవిందర్, కుండె కుమారస్వామి, వరంగంటి సంతోష్ కుమార్, దొంతి సంతోష్ కుమార్, కేశబోయిన నర్సింహారాములు, నన్నేబోయిన కుమారస్వామి, కోరే రమేష్, బొజ్జ విజయ్, పిట్టల కుమారస్వామి, కొమురవెల్లి సంతోష్ కుమార్, ననుమాస కర్ణాకర్, రవి, సంపత్ తదితరులు ఉన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించి పూజలు చేసిన బూడిద బిక్షమయ్య గౌడ్



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ బుధవారం రోజు ఆలేరు మున్సిపాలిటీలో గణేష్ మండపాలను సందర్శించి పూజలు చేశారు. వీరివెంటా స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# పే బ్యాక్ టు సొసైటీ,ఆధ్వర్యంలో దివ్యాంగుడి కుటుంబానికి ఆర్ధిక చేయూత

**తరంగాలు/ఖమ్మం టౌన్/**
పే బ్యాక్ టు సొసైటీ" వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు , జమ్మి జైపాల్ ఆధ్వర్యంలో కే నవీన్ కుమార్ , డా. జె సుధీర్ , కే.వెంకటేశ్వర్లు (మున్నబాయ్) ల ఆర్థిక సహాయంతో ,వైరా మున్సిపాలిటీ 11 వ వార్డు లో జీవించడానికి కనీసం నివాస గృహం కూడా లేక అక్కడున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో తన 100% దివ్యాంగుడు ఐన కుమారుడు , కూతురు పిల్లలతో తల్లి కురివెళ్లి విజయమ్మ నివాసం ఉంటు పనులు చేసుకుంటూ కుటుంబాన్ని వెళ్ళదీస్తున్నరు . వారి కుటుంబ జీవనోపాధి నిమిత్తం పే బ్యాక్ టు సొసైటీ సభ్యులు వారికి టైలరింగ్ (కుట్టు) మిషన్ , బట్టలు , బియ్యం మొ. గు నవి ఎస్సీ కార్పొరేషన్ అధికారి కే. నవీన్ కుమార్ , ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యులు గుంతేటి విరభద్రం , డా బి ఆర్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ ల



చేతులు మీదుగా ఖమ్మం టి ఎన్ జి ఓ ఫంక్షన్ హాల్ దగ్గర పంపిణి చేయడం జరిగినది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు , జమ్మి జైపాల్ లు మాట్లాడుతూ ఈ పే బ్యాక్ టు సొసైటీ - ప్రమోటింగ్ ఎడ్యుకేషన్ ని ఉన్నత చదువులు మెడిసిన్ , ఇంజనీరింగ్ చదివే నిరుపేద విద్యార్థుల అక్షరం ఆగకూడదనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిఎంతో మందికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది . ముక్యంగా విద్యా వైద్యం పై సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్ పి పి కొప్పుల అశోక్ , అడ్వకేట్ మర్రి ప్రకాష్ , దామల్ల సత్యం , జి కనకరాజు , రిపోర్టర్లు పప్పుల వేణు గోపాల్ , ఊళ్ళోజు రమేష్ , సవ్వడి సెల్ పాయింట్ పి. శ్రీనివాసరావు , లూర్దమ్మ , లక్ష్మి, హరీష్ తదితరులు పాల్గొన్నారు . రేపు ఉదయం కల్లూరు కారుణ్య రెడీ మేడ్స్ వారి సహకారంతో (ఫాదర్ మైఖేల్ & ఉబ్బన రాంబాబు) - పే బ్యాక్ టు సొసైటీ ఆధ్వర్యంలో ఖమ్మం మున్నేరు వరద బాధితులకు బట్టలు పంపిణి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

## యాదగిరిగుట్ట సమీపంలోని చాకలి గిద్ద చెరువు వద్ద గణనాథుల నిమజ్జనానికి ఏర్పాట్లు

**-పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి ,సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్**





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం పట్టణంలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బందికి గణేష్ నిమజ్జనంలో భాగంగా ఎలాంటి అపశృతులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని నిమజ్జనం చేసే ప్రాంతంలో లైటింగ్,మరియు క్రేన్,సిబ్బంది అందుబాటులో ఉండి ఎక్కువగా వినాయకులు నిమజ్జనం అయ్యేవిధంగా 15.16.17. తేదీలలో తప్పనిసరిగా క్రేన్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్. ఈ యొక్క కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ యువ నాయకుడు బిట్టు హరీష్ , మున్సిపల్ ఎస్సై కిరణ్ బాబు, ముగ్గురు ఏఎస్ఐలు,మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ నిర్వహించిన దిడ్డి నరేందర్ కుటుంబం





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
శ్రీ హనుమాన్ నవయువత యూత్ అసోయేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా మంగళవారం రోజు శ్రీ హనుమాన్ నవ యువత అసోసియేషన్ వద్ద అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఇట్టి అన్న ప్రసాద దాత రిటైర్డ్ అబ్కారి సిఐ, అండర్ రైల్వే గేట్ జె ఏ సి కన్వినర్ దిడ్డి నరేందర్ కుటుంబం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అప్పని కృష్ణ, మెంగని ఈశ్వర్, పోలీస్ శ్రీను,ఆడుప అవినాశ్, శరత్, అనిల్,మహిమూద్, సాయి పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని అధికారంగా నిర్వహించాలి

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
సెప్టెంబర్ 17న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ ,మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి చాకిరి విముక్తి కోసం నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు. నైజాం సర్కార్ అండదండలతో గ్రామాలలో దొరలు భూస్వాములు ప్రజలను చిత్రహింసలకు గురిచేసి అరాచక పాలన కొనసాగించారన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వంతో ఎర్రబారిన తెలంగాణ లో రావి నారాయణరెడ్డి, మక్దుమ్ మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది అమరత్వం పొంది పేద ప్రజలకు భూస్వాముల దగ్గర నుంచి 10 లక్షల ఎకరాల భూమిని పంచి 3000 గ్రామాలను విముక్తి చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కే దక్కుతుందన్నారు. విరోచిత పోరాటం కలిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని బిజెపి అనుబంధ సంస్థలు ఆనాడు నైజాం సర్కార్ కు వత్తాసు




పలికిందని, బిజెపి ఈ రోజున తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లిం పోరాటంగా చరిత్రను వక్రీకరించుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరవీరుల చరిత్రను మరచి ఆనాడు వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో నైజం ప్రభువైన మీరు ఉస్మాన్ ఆలీ ఖాన్ కు ఏ విధంగా గవర్నర్ పదవి ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో రాబోయే రోజుల్లో భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూమిని పంచుతామని అన్నారు. ప్రస్తుత ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైన సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మడత నారాయణ, దాసరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.బి.ఐ ,ఆధ్వర్యంలో విద్యార్ధులకు ,క్విజ్ పోటీలు.







### -ఆర్బిఐ90, క్విజ్ పై డిగ్రీ విద్యార్థులకు అవగాహన సదస్సు.

**తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి/**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అండర్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ కి ,క్విజ్, కండక్ట్ చేసి బహుమతులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు డిస్ట్రిక్ లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాల్వంచ లో విద్యార్థులకు అవగాహన కల్పించి స్టూడెంట్స్ ని రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్బిఐ 90వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా డిగ్రీ స్థాయి విద్యార్థులకు ఆర్బిఐ 90 పేరుతో క్విజ్ పోటీలు నిర్వహిస్తుందని, విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు నాలుగు దశలో ఉంటాయని మొదటగా ఆన్లైన్ ప్రారంభమై స్టేట్, జోనల్, ఫైనల్ దశల్లో పోటీలు జరుగుతాయని అన్నారు. ఆసక్తి ఉత్సాహం ఉన్న విద్యార్థులు https://www.rbi90quiz.in వెబ్ సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలని, 2024 సెప్టెంబర్ 1 నాటికి 25 ఏళ్లు వయసులోపు ఉండి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ పోటీలకి అర్హులని వారు తెలియజేశారు. ఈ క్విజ్ లో పాల్గొనేందుకు ఒక కళాశాల నుంచి ఎంతమంది అయినా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఆంగ్లం హిందీ భాషల్లో పోటీ ఉంటుందని, దేశ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాలు, ఆర్బిఐ డిజిటల్ కరెన్సీ, ఆర్థిక వ్యవస్థ, చరిత్ర, క్రీడలు, సాహిత్యం, శాస్త్ర సాంకేతిక, సమకాలిని అంశాలకు సంబంధించిన ప్రశ్నలు మల్టిపుల్ ఛాయిస్ గా ఇస్తారని, దీనిలో ప్రైజ్ మనీ వివరాలు స్టేట్ లెవెల్ లో మొదటి బహుమతి రెండు లక్షలు, ద్వితీయ బహుమతి లక్షన్నర, తృతీయ బహుమతి లక్ష ఉంటుందని అదేవిధంగా జోనల్ లెవెల్ లో ఐదు లక్షలు, నాలుగు లక్షలు, మూడు లక్షలు, నేషనల్ లెవెల్ లో పది లక్షలు, ఎనిమిది లక్షలు, ఆరు లక్షలు అందజేస్తారని, క్విజ్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చే పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలియచేసారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈనెల 17 వరకు ఉంటుందని, ఆన్లైన్ క్విజ్ ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జరుగుతుందని అర్హులైన ప్రతి విద్యార్థి క్విజ్ లో పాల్గొని సర్టిఫికెట్ పొందవచ్చునని ప్రతిభ కనబరిచి బహుమతి కూడా పొందవచ్చునని ఈ అద్భుత అవకాశం వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్. ఆర్ .సీ దుగ్గొండి మండల కమిటీ నియామకం



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ**
ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులుమొగుళ్ళ భద్రయ్య. ఆదేశానుసరం ఎన్ హెచ్ ఆర్ సి. దుగ్గొండి మండల సమావేశం దుగ్గొండి మండల కేంద్రంలో జరిగింది ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఈసీ మెంబర్ గోరపూడి భాస్కర్ రావు.జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్. జిల్లా ఉపాధ్యక్షులు కోమండ్ల శ్రీనివాస్. జిల్లా జాయింట్ సెక్రెటరీ కొమ్ముల దిలీప్. పాల్గొని అవినీతి అక్రమాలు లేని సమాజ నిర్మూలన కొరకై పాటుపడాలని ప్రోటోకాల్ సిస్టం ప్రకారం సమాచారం తెలియజేయాలని సమస్యలను పరిష్కరించాలని కోరారు మరియు మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది మండల అధ్యక్షుడిగా మేరుగు రాంబాబు.ఉపాధ్యక్షులుగా తుమ్మలపల్లి మహేందర్, వావిళ్ళ కుమార్. ప్రధాన కార్యదర్శిగా ముత్యాలరాజు. సహాయ కార్యదర్శులుగా బొడిగ మోహన్,పేరబోయిన సురేష్.అధికార ప్రతినిధులుగా వేములపల్లి రామ్ చందర్, రావుల రాజు. ప్రచార కార్యదర్శులుగా జంగం నర్సింగం, కోయిల సాంబయ్య.మరియు మండల యూత్ కమిటీ అధ్యక్షుడు కొంగర కరుణాకర్. ఉపాధ్యక్షుడు మధ్యబోయిన శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి మోర్తాల అఖిల్ అధికార ప్రతినిధిగా గోర్కటి రాజు ని. ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీని వరంగల్ జిల్లా ఎలక్షన్ ఇన్చార్జి కోమండ్ల శ్రీనివాస్.అధ్యక్షతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీ బహిరంగ సభకు మద్దతు

### -జిల్లా మాల మహానాడు.కలెక్టర్ కు వినతి పత్రం.



**తరంగాలు/ఖమ్మం టౌన్/**
భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 341, 342,ను యధావిధిగా కొనసాగించాలని, ఎస్సీ వర్గీకరణ పై పునః పరిశీలించాలని కోరుతూ మాల మహానాడు ఖమ్మం అధ్యక్షుడు కొట్టే సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర సీనియర్ నాయకులు గుంతెటి వీరభద్రయ్య మాట్లాడుతూ ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును పునః పరిశీలించవలసిందిగా కోరుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే భారీ బహిరంగ సభకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ దామళ్ళ సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయస్థాయిలో తలపెట్టిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి మాల మహానాడు సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమానికి మద్దతుగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో కలెక్టర్లకు వినతి పత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు కొరివి భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్, నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ, లింగాల రవికుమార్, బండ్ల జ్యోతి, గొట్టేముక్కల శ్రీను, కందుల పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి మాజీ తహసీల్దార్ కొమి పై కేసు నమోదు..

**తరంగాలు/పర్వతగిరి:**
అక్రమ భూ పట్టా చేసిన తహసీల్దార్పై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై భోగం ప్రవీణ్ కుమార్ తెలిపారు. వ్యక్తి బతికి ఉండగానే చనిపోయినట్లుగా చిత్రీకరించి తన పేరు పై ఉన్న భూమిని వేరే వాళ్ల పేరుపై పట్టా మార్పిడి చేశారని, వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్య అనే వ్యక్తి అధికారులకు ఫిర్యాదు చేశారు..పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్యకు సర్వే నెం. 185/7/1 లో ఎకరం 25 గుంటల వ్యవసాయ భూమి ఉందని, గతంలో తీసుకున్న క్రాఫ్ లోన్ కు సంబంధించి రుణమాఫీ కాలేదని, ఇటీవల ప్రధాని మోడీ ప్రకటించిన రైతులకు పీఎం కిసాన్ యోజన పథకం డబ్బులు రాలేదని స్థానిక బ్యాంకు అధికారులను, వ్యవసాయ అధికారులను సంప్రదించాడు. దాంతో వారు నీ పేరు పైన భూమి లేదని తెలిపారు..మీ భూమిని ఎవరికో అమ్ముకున్నారని, బ్యాంకులో తీసుకున్న క్రాప్ లోన్



డబ్బులు కట్టాల్సిందని బ్యాంకు అధికారులు వెల్లడించారు. వేరే వారికి పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయని వ్యవసాయ అధికారులు తెలపడంతో ఖంగుతిన్న రైతు రెవెన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి ఆర్టీఐ చట్టం ద్వారా సమాచారం తెలుసుకొని మీడియా ముందు తన గోడు వెళ్లబోసుకున్నాడు. రైతు బతికి ఉండగానే చనిపోయినట్లు ధ్రువీకరణ చేసిన తహసీల్దార్ తో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై భోగం ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో అజ్మీరా కోమి పర్వతగిరి తహసీల్దార్గా పనిచేశారు. ఈ క్రమంలో వడ్ల కొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్యకు చెందిన ఎకరం 25 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన తన బంధువు ఎర్రం దూడయ్యకు అక్రమ పట్టాచేశారు. తాను బతికుండగానే చనిపోయినట్లు ధ్రువీకరించి, పట్టా చేసినందుకు అప్పటి తహసీల్దార్ కోమితో పాటు ఎర్రం దూడయ్య, సహకరించిన గ్రామస్తులు వెంకటేశ్వర్లు,రాజు,అప్సర్ పాషలపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

# మహబూబ్నగర్ తండలో అన్నదాన కార్యక్రమం

### -పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి




**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ**
నెక్కొండ మండల్ మైబు నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో దేవుని తండాలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేసిన. పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్రావుల హరీష్ రెడ్డి.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్. నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్. మండల కాంగ్రెస్ నాయకులుకుసుమ చెన్నకేశవులు.మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి. రెడ్ల వాడ మాజీ ఎంపీటీసీ రవి. పార్టీ అధ్యక్షులుసోం నాయక్.రమేష్ నాయక్.నరసింహ. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వంఆదుకోవాలి



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వ ఆదుకోవాలని కేసముద్రం మండల మలిదశ ఉద్యమకారులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో మలిదశ ఉద్యమకారుల సమావేశం చాగంటి కిషన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మొదటగా తెలంగాణ మలిదశ ఉద్యమ అమరులు, ఈమధ్య మరణించిన ఉద్యమకారులు జిట్టా బాలకృష్ణారెడ్డి, బొమ్మన బోయిన అనసూయ, మాందాటి యాకాంబ్రం లకు నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. భవిష్యత్తు కార్యాచరణ కోసం ఈనెల 15న మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు గుగులోత్ దశ్రు నాయక్, కాలప్ గార్ బాల మోహన్, వేం నర్సింహ రెడ్డి, సోమారపు వెంకటయ్య, వర్రె యాకయ్య, దండు శ్రీనివాస్, అశోక్ స్టాలిన్, గాండ్ల మలేంద్రం, పింగిలి శ్రీనివాస్, జక్కుల కొంరయ్య, జక్కుల పరమేశ్వర్, కొలిపాక వెంకన్న, వాంకుడోత్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

# ఖోఖోలో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కె. వర్షిత



**తరంగాలు/చెన్నారావు పేట:**



ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ ఖో - ఖో బాల బాలికల ఎంపిక పోటీలలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కామగాని వర్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఖో - ఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు.హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఎంపిక పోటీలను నిర్వహించారని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచాలని, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠ్య, సహ పాఠ్య కార్యక్రమాలలో అత్యుత్తమంగా రాణిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.రాష్ట స్థాయి ఖో - ఖో పోటీలు హైదారాబాద్ జిల్లా గచ్చిబౌలి లో ఈనెల 13,14,15 తేదీలలో జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన వర్షితను మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నను హెచ్ఎం తేజావత్ జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, కె.సంతోష్ కుమార్ ,రాగి శశిధర్, పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్ మాధవి, ఉదయ్ కుమార్, మొగిలి, జి.సుందర్ కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి , క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర,జూనియర్ అసిస్టెంట్ జాహేద్ అభినందించారు.

# గణేషునికి గరికపూజ





**తరంగాలు/ జఫర్గడ్:** మండలంలోని గ్రామాలలో వాడ వాడలా వెలసిన గణనాథుడు ప్రతీరోజు భక్తులచే పూజలనందుకుంటున్నాడు. మండల కేంద్రమైన జఫర్ గడ్ ఆర్యవైశ్య సంఘం హాలులో ప్రతిష్టించబడిన వినాయకునికి ఆర్యవైశ్య మహిళలు బుధవారం రోజున గరికపూజ నిర్వహించారు. గరికలతో పూజలు నిర్వహించడం వినాయకునికి ఎంతో ప్రీతికరమని అందుకోసమే ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని కమిటీ అధ్యక్షులు జి సోమన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి జఫర్గడ్ మండల ఆర్యవైశ్య మహిళలు, వివిధ గ్రామాల నుండి సుమారు 50 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమల, అనిత,శ్రావ్య, అనుష, స్రవంతి,అంబికా, మాధవి,గీత స్వాతి ధనలక్ష్మి సరోజన భాగ్యలక్ష్మి,సమత, సుమ,రేవతి తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎస్ డబ్ల్యు ఆర్ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్.



**తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి/** పాల్వంచ మండలంలోని టీజీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బుధవారం సందర్శించారు. తరగతి గదులను, వంటగది, స్నానాల గదులు, డార్మెటరీ గ్రౌండ్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆవరణలో మొక్కలు నాటి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సిబ్బందిని పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సత్వరమే వాటికి పరిష్కార మార్గాలను చూపిస్తామని,తగిన అంచనాలను రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి, ప్రిన్సిపల్ మైథిలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విన్సెంట్, పలు శాఖలకు చెందిన అధికారులు పాలన్నారు....

## ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** నేలకొండపల్లి హెల్త్ కమిటీ కేర్ సెంటర్ లో పనిచేస్తున్నా స్వీపర్,పేషెంట్ కేర్,సెక్యూరిటీ గార్డులకు గత నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా చేయడం జరిగింది. ఉద్యోగ భద్రత కల్పించాలని,, ప్రభుత్వ రంగాల్లో పనిచేసేటువంటి కార్మికులందరికీ సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మెడికల్ ఆఫీసర్ కొమ్ము రాజేష్ కి అందజేయడం జరిగింది. అనంతరం ఐ ఎఫ్ టి పాలేరు ఏరియా కమిటీ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ చాలీసాలని వేతనాలతో జీవిస్తున్నటువంటి కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికుల కుటుంబాలు అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ప్రతిరోజు 500 మంది విష జ్వరాలతో ఇతర రకాల జబ్బులతో వస్తున్నటువంటి రోగాలకు సేవలు అందిస్తున్నటువంటి కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించకపోగా పని భారం పెరగడంతో కార్మికులు కూడా అనారోగ్యం పాలవుతున్నటువంటి పరిస్థితి ఉన్నది, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతం చట్టం అమలు చేయాలని అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్, యూనియన్ నాయకులు, హిరాలాల్,సైదా వాలి,పగిడికత్తుల శ్రీలత,సుజాత, అనిత, రంగమ్మ, వీరాకుమారి,కమలమ్మ,,యశోద,జి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వాత్సల్య ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగంలో ఘనంగా ఓరియంటేషన్ డే వేడుకలు



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా అనంతారంలో గల వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ డే ను యాజమాన్యం ఘనంగా నిర్వహించడం జరిగింది. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ దుర్గాప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ వాత్సల్య కళాశాలలో గత 24 సంవత్సరాలుగా చక్కని సాంకేతిక విద్యను అందించి ఎంతోమంది గొప్ప ఇంజనీర్లను అందించామని చాలామంది అధ్యాపకులు దశాబ్దాలుగా కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారని అన్నారు. మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థుల ఉద్దేశించి కళాశాలలో చక్కటి సాంకేతిక సదుపాయాలు చాలా అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ల సలహాలతో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ప్రాంగణ నియామకాలు పొందాలని, విదేశాలలో విద్యా అవకాశాలు పొందాలని సూచించారు. వాత్సల్య కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దరిపల్లి అనంత రాములు 2001 వ సంవత్సరంలో స్థాపించిన ఈ విద్యాసంస్థ ఎన్నో వేలాదిమంది జీవితాలకు మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. ఇంజనీరింగ్ విద్యను నాలుగు సంవత్సరాలు సరైన మార్గంలో పయనిస్తూ సాంకేతిక విద్యను అభ్యసించాలని ఇందుకు అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని అన్నారు. క్రమశిక్షణ తోటి విద్యను అభ్యసిస్తే ఖచ్చితంగా పై స్థాయికి ఎదుగుతారని అన్నారు. ప్రాంగణ నియామకాలకు కావలసిన నైపుణ్యాల గురించి విద్యార్థులు వారి తండ్రులకు వివరించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు ప్రిన్సిపల్ చక్కటి సమాధానం అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ గొల్లెపల్లి సురేష్, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ కక్కెర్ల రామకృష్ణ, గోగురి వెంకటేష్, సరుగు కరుణాకర్, బేతాళ నర్మద, గోధుమల ప్రతిభ, మధిర పరమేశ్వరి, రామాంజనేయులు, కొంక రేఖ,




బత్తిని నర్మద, ముంజంపల్లి శృతి నాన్ టీచింగ్ స్టాఫ్ స్నాపిక, కావ్య కల్పన, గోపాలకృష్ణ, శంకర్, చంద్రశేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డు అరుంధతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం రోజు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గత 53 సంవత్సరాలుగా అరుంధతి యూత్ అసోసియేషన్ వారు గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ భువనగిరి పట్టణంలోని ఒక ప్రత్యేకతతో భక్తిశ్రద్ధలతో అనేక సామూహిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కుంకుమార్చన గణపతి హెూమం భజన కార్యక్రమం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నృత్య ప్రదర్శన మహిళలకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ గణేష్ శోభాయాత్ర రోజు కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక విధాలుగా ప్రజలలో మమేకమైతున్న యువజన సంఘం సభ్యులను ఈసందర్భంగా అభినందించడం జరిగింది. ఈకార్యక్రమంలో అన్నదానం దాత బండారు అరుణ రవివర్ధన్,యూత్ అధ్యక్షుడు గోపే బాబు, కోశాధికారి బర్రె నరేందర్,ప్రధాన కార్యదర్శి దర్గాయి గణేష్, సలహాదారులు కర్నాలసుదర్శన్, దర్గాయి హరిప్రసాద్, కొల్లూరి రాజు, ఈశ్వర్ బాబు, నర్సింగ్ రావు,జాలిగం విగ్నేష్, రవి శ్యామ్, భరత్, నవీన్, మహేష్, సాయి,రాము, రాజు, దినేష్, హరీష్, మల్లేష్, ప్రభాకర్,సుధాకర్, నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## గణేశ్ నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన

### –పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. శోభాయాత్ర,నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు,చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు,బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని,సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ,ఆర్ అండ్ బీ,పంచాయతీరాజ్,పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర,నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ఇన్స్‌పెక్టర్ రమేష్, స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న పాల్గొన్నారు.

## పొగొట్టుకున్న ఫోన్ అప్పగింత

### –బాదితుడికి అందచేసిన కూసుమంచి పోలీస్ టెక్ టీం ఆపరేటర్ తేజావత్ రమేష్



**తరంగాలు/పాలేరు ఆర్సి:–** కూసుమంచి మండలం గోరీల్లపాడు తండా గ్రామానికి చెందినా బానోత్ వీరు తన వివో వై 19 రూ.15 వేల గల ఫోన్ ను 04.07.2024 రోజున పోగొట్టకొన్నాడు. తేదీ 06.07.2024 రోజున కూసుమంచి పోలీస్ స్టేషన్ కంప్లైంట్ చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి టెక్ టీం అపరేటర్ అయిన పీసీ –3003– తేజావత్ రమేష్ ఎంతో ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ఫోన్ ను కనిపెట్టారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో బాదితుడికి ఫోన్ అప్పగించారు. ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్రమంత్రివర్గ కూర్పుల్లో బీసీలకిచ్చిన చోటేది





## -ఎం.పి.వద్దిరాజు రవిచంద్ర

**తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్ :**
ఇంట్లోని బిడ్డలకు ఎంత ఆహారం అవసరమో లెక్కకట్టి తల్లి వంట చేస్తుంది.కుటుంబ నిర్వహణకు ఖర్చుల లెక్కలు తల్లిదండ్రులిద్దరు చూస్తారని, అదేవిధంగా ప్రజలందరి సంక్షేమం చూసే ప్రభుత్వం తల్లిదండ్రుల లెక్కన సమాజంలో సగభాగమైన బీసీల లెక్కలెందుకు చూడరని రాజ్యసభ సభ్యులు,బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ప్రశ్నించారు.రిటైర్డ్ ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ రాసిన "కులగణన, రిజర్వేషన్లు – శాస్త్రీయ అవగాహన" అన్న పుస్తకాన్ని బుధవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో జస్టిస్ ఈశ్వరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ బీసీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అనుభవిస్తున్న బాధలు, నైరాశ్యం, కష్టాలను ప్రొఫెసర్ లక్ష్మణ్ తన పుస్తకంలో చక్కగా విశ్లేషించారన్నారు. పద్మవ్యూహంలో చిక్కుకున్న బీసీలు అందులోంచి బయటపడేందుకు మార్గాలు అన్వేషించుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ పుస్తకాన్ని బీసీల రాజ్యాంగంగా భావించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాల్సిన అవసరముందన్నారు. బీసీలకు దక్కాల్సిన న్యాయమైన హక్కులు, వాటాలపై అవగాహన కల్పిస్తూ సభలు, సమావేశాలు విస్తృతంగా జరుపుకోవాలని సూచించారు. బీసీల సమస్యల సాధనకు బీసీ బిడ్డగా పార్లమెంటులో కొట్లాడుతానని చెప్పారు. మహిళాబిల్లు ఆమోదంలో బీఆర్ఎస్ కీలకభూమిక పోషించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ మంత్రివర్గ కూర్పులో ఇద్దరే బీసీ మంత్రులున్నారని, మున్నూరు కాపు, ముదిరాజ్, యాదవ, మైనార్టీలు తదితర బీసీ వర్గాలకు ప్రాతినిధ్యం ఎందుకు లేదని వద్దిరాజు రవిచంద్ర ప్రశ్నించారు. మేమెంతో మాకంత అన్న మార్గంలో బీసీ జనాభాకనుగుణంగా మంత్రివర్గ కూర్పులో స్థానాలుండాలన్నారు. బీసీలు 60 శాతం దాకా ఉంటే 42 శాతం ఎట్లా ఇస్తారని మా వాటా మాకే ఇవ్వాలని వద్దిరాజు డిమాండ్ చేశారు.

**బీసీలు ప్రశ్నించనంతకాలం ఇంతే: కే.కేశవరావు**
తమ వాటా తమకివ్వాలని ఎంతకాలమైతే బీసీలు అడగరో అప్పటి వరకు బీసీలు ఇదే స్థితిలో కొనసాగుతారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు అన్నారు. బీసీలది కులఉద్యమం కాదని, ఇది ప్రజాస్వామ్య ఉద్యమమని పుస్తకం రచయిత లక్ష్మన్ రాశారని చెప్పారు. కులవృత్తుల ఉత్పత్తి శక్తులను కూలీలుగా మార్చారని అందుకే సమాజంలో అంతరాలు వచ్చాయన్నారు. 130 బీసీ కులాల వారున్నప్పుడు అందులో అన్ని బీసీ కులాలకెలా మంత్రిపదవులు పంపిణీ చేస్తారని విశ్లేషించారు. బీసీల రాజ్యం వచ్చేవరకు అధికారపంపిణీ వీళ్ళ చేతుల్లో ఉండదన్నారు. మంత్రివర్గంలో ఇద్దరు బీసీలకే మంత్రిపదవులిచ్చారని వద్దిరాజు అడుగుతున్నారని ఇదే ఆవేదన ప్రతి బీసీ ఎదలో ఉందన్నారు. పిసిసి జనరల్ సెక్రటరీగా వున్నప్పుడు మావాటా మాకు 50 శాతం కావాలని అడిగినట్లు గుర్తు చేశారు. ఆగ్రహించి రాజీనామా చేసి బైటకు వచ్చానన్నారు. తన అరవై ఏళ్ళ రాజకీయ పార్టీ అనుభవంలో తిరగబడితే పని జరిగింది కానీ కోరుకుంటూ పోతే పని జరుగలేదన్నారు. ప్రభుత్వం కులగణన చేస్తే ఆ తర్వాత మా వాటా మేం తీసుకుంటామని ప్రతి బీసీ మదిలో ఉందని కేశవరావు అభిప్రాయపడ్డారు.

**బీసీ సమస్యల జెండానెత్తితే బీఆర్ఎస్ కు పూర్వ వైభవం: జస్టిస్ ఈశ్వరయ్య**
కులగణన ఉద్యమాన్ని బీఆర్ఎస్ తన భుజస్కంధాలపై వేసుకుంటే బీఆర్ఎస్ కు తిరిగి పూర్వవైభవం వస్తుందని రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రావాలంటే బీసీల సమస్యల జెండా ఎత్తాలని తెలిపారు. అంతకు ముందు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, తెలంగాణ రాష్ట్ర సలహాదారుడు కే.కేశవరావు మాట్లాడిన దానికి ఆయన సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. బీసీలకు అన్ని రంగాల్లో సమ భాగస్వామ్యం ఉండాలన్నారు. బీసీలకు రిజర్వేషన్లు అన్నది ఎవరో ఇచ్చే భిక్ష కాదని, అన్ని కులాలకు ప్రాతినిధ్యం కల్పించేందుకు కులగణన జరగాలని తెలిపారు. తెలంగాణలోని ఆనాటి 14 సంస్థానాల్లో ఆధిపత్యం ఆధిపత్య కులాలదేనని బ్రిటిష్ కాలం నుంచి నేటి పాలకుల వరకు పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా అగ్రకులాలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయని వివరించారు. దేశంలో పెద్ద పెట్టుబడి దారుడైన ముఖేష్ అంబానీకి ఎంత ప్రాధాన్యతనిస్తున్నారో పేదవానికి కూడా అదే స్థాయిలో సమాన గౌరవం లభించాలని భారత రాజ్యాంగం చెబుతుందని తెలిపారు. బీసీలు చైతన్యంతో హక్కులను సాధించుకుంటే అగ్రకులాల వాళ్ళు రిజర్వేషన్లు అడిగేదశకు వస్తారని ఆ దిశగా బీసీ ఉద్యమాలు పదునెక్కాలని చెప్పారు. 130 బీసీ కులాలకు వర్గీకరణ జరిపి ప్రతి చిన్న కులానికి కూడా న్యాయం జరిగేలా చేయాలని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న బీసీ కులాలు ఎంబీసీలు, కింది కులాలను అక్కున చేర్చుకోవాలన్నారు. బీహారులో మాదిరిగా తెలంగాణలో కూడా 60 శాతం బీసీ కులాలకు సంబంధించిన సమగ్ర కుటుంబసర్వేలు జరపాలని ప్రభుత్వానికి తెలిపారు. బీసీ కులాలు, ఇతర కులాలందరికీ సంబంధించిన జీవన విధానం తెలుసుకునేందుకు 100 అంశాలు పెట్టుకుని బీసీ కులగణన సర్వే చేయాలని సూచించారు. అన్ని రంగాల్లో మాదిరిగానే న్యాయస్థానాలలో కూడా బీసీలకు న్యాయం జరగటం లేదన్నారు. బీహార్ లో 40 శాతం నుంచి 65 శాతానికి రిజర్వేషన్లు పెంచితే పాట్నా హైకోర్టు కొట్టివేసిందని, దీనిపై తాను సుప్రీంకోర్టుకు అప్పీలుకు పోయానని జస్టిస్ ఈశ్వరయ్య తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ బీసీ ఉద్యమానికి బీసీ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, విద్యావంతులు పాలు పంచుకుని కులగణన ఉద్యమానికి మార్గదర్శకులు కావాలని కోరారు. పుస్తకరచయిత జి.లక్ష్మణ్ మాట్లాడుతూ పుస్తకంలోని అంశాలను విశ్లేషించి చెప్పారు. ఈ కార్యక్రమానికి సామాజిక ఉద్యమకారుడు రౌతు కనకయ్య అధ్యక్షత వహించగా విద్యుత్ బీసీ ఉద్యమ సంఘం నేత దేవుళ్ళ సమ్మయ్య, ఆకుల రజిత్, సీనియర్ జర్నలిస్టు దుర్గం రవీందర్, వనమాల చంద్రశేఖర్, ఉస్మానియా అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డి. మనోహర్ లు మాట్లాడారు,మున్నూరుకాపు సంఘం ప్రముఖులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు,ఆవుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల్లో కులగణన చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

## -ఫలించిన జాజుల శ్రీనన్న పోరాటం... కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు...
## -బీసీ సంక్షేమ సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**తరంగాలు /నర్సంపేట ఆర్సీ :**
బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న పోరాటం ఫలించిందని మంగళవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుకు బుధవారం నర్సంపేట పట్టణంలోని జ్యోతిభాపూలే ప్రాంగణం వద్ద మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన చేయాలని ప్రభుత్వం నిర్ణయించి హైకోర్టుకు ప్రభుత్వం వివరణ ఇచ్చిందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన పూర్తి చేసేందుకు 2 నుండి 3 నెలల సమయం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం కోర్టును వివరణ కోరినట్లు సీజే అలోక్ ఆరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్‌కు తెలంగాణ అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి ఈ విషయాన్ని తెలియజేశారని తదుపరి తీర్పును మూడు నెలలకు వాయిదా వేసిందని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిటిషన్ లో బీసీల గణన పూర్తయ్యే వరకు తెలంగాణలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచుల ఎన్నికలు నిర్వహించవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని అదే విధంగా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయకుండా స్టేట్ ఈసీకి ఆదేశాలు ఇవ్వాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరడం జరిగిందని ఇట్టి పిటిషన్ ను విచారించిన కోర్టు మూడు నెలలకు వాయిదా వేసిందని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఇచ్చిన మూడు నెలల గడువులో బీసీ గణన పూర్తి చేయాలని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్ చారి, చెన్నూరి రవి ముదిరాజ్, మరుపల వీరస్వామి కురుమ, బేతి భాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, గాండ్ల శ్రీనివాస్, కొలిపాక సుధాకర్, సంకటి శ్రీనివాస్ గౌడ్, ఆవుల పృథ్వీరాజ్, మర్రి క్రాంతి కుమార్, నీల సుధాకర్, కీర్తి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# 24 గంటల్లో క్లైయిమ్స్ సెట్టిల్

## -వరద బాధిత వాహన దారులకు ది న్యూ ఇండియా అసురెన్స్ కంపెనీ చేయూత



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
వరదల ప్రభావానికి భారీగా నష్టపోయిన వాహనదారులకు 24 గంటల్లో క్లైయిమ్స్ సెట్టిల్ చేసి బాధితులకు ది న్యూ ఇండియా అస్సూరెన్స్ కంపెనీ చేయూత అందించింది. వరదలు వల్ల వాహనాలు కొట్టుకుపోవడం,నీళ్లలో తడిసి పనిచేయకుండా తీవ్ర నష్టానికి గురి కావటం వంటి బాధ్యతలకు ది న్యూ ఇండియా అస్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ముందుకొచ్చి బాధితులు ఉంటున్న ప్రాంతంలోనే క్లైయిమ్స్ సెటిల్ చేయటం విశేషం.అందులో భాగంగా లారీ ఓనర్స్ కి స్వయం గా లారీ ఆఫీసు వెళ్లి క్లైయిమ్స్ అక్కడే క్లైయిమ్స్ సెటిల్స్ చేశారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వ రంగ సంస్థ అయిన ది న్యూ ఇండియా అస్సూరెన్స్ కంపెనీ ఇలా బాధితుల వద్దకే వచ్చి నష్టపరిహారాన్ని అందచేయడం పాలసీ హోల్డర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రధానంగా ఖమ్మం క్లైయిమ్స్ హబ్ ఇన్చార్జి హేమలత, రోషన్ బాబు, రమేష్, నరేష్ తదితరులు క్లైయిమ్లు సెటిల్ చేయడం, పాలసీదారులకు జరిగిన నష్టాన్ని పూడ్చుడంలో సహాయ పడ్డారు. వరదల వల్ల నష్టపోయిన వాహనదారులు ఎవరైనా ఉంటే తక్షణమే 98491 99191 నెంబర్ ను సంప్రదించాలని హేమలత విజ్ఞప్తి చేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :**
మండల కేంద్రంలోని తిమ్మాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడిమల సురేష్ తండ్రి కోడిమల నాగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.బుధవారం వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకులు ఇల్లందుల శ్రీనివాస్ పూల మాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొన్నాల జ్యోతి నాగరాజు , మాజీ ఎంపిటిసి ఎర్ర సతీష్ , మండల సీనియర్ నాయకులు పెండ్లి స్వామి , కూస రాఘవులు , గాదరి బాబు ,పెండ్లి యాదగిరి , ఎర్ర నరేష్ , యూత్ నాయకులు హరి , బక్కంకరుణాకర్ ,పెంతలారాజు ,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా

# ధర్మ తండా గ్రామంలో అన్నదాన కార్యక్రమం

## -అన్నదాతలు మందపల్లి వీరభద్రం, నాగమణి





**తరంగాలు/పాలేరు ఆర్సీ :-**
అన్నదాన కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ బాధ్యులు జర్పుల వినయ్ కుమార్, బానోత్ రఘు, వడత్య మోహన్, వినాయక దేవుని అభిమానముతో ధర్మ తండా గ్రామ పెద్దలు అన్నదాన కార్యక్రమములో వినాయక ఆశీస్సులతో పాలు పంచుకున్నారు ఈ అన్నదాన కార్యక్రమంలో ధర్మ తండా గ్రామ పెద్దలు ధరావత్ రామోజీ, గుగులోతు వీరన్న, జరుపుల వెంకన్న, బానోతు ఫుల్ సింగ్, దాసు, కొట్య, గూగులోత్ లక్ష్మణ్, జర్పుల సురేష్ ,జర్పుల బాలు, గూగులోతు శంకర్, జర్పుల లక్ష్మణ్, జర్పుల సుమన్ , దరావత్ సురభి , మదార్ , నరేష్, జర్పుల శంకర్, ఉపేందర్ ,రాంబాబు, గ్రామ పెద్దలు వివిధ యువకులు మహిళామణులు అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు

# దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లు పంపిణీ


**-ఉదారతను చాటుకుంటున్న ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాసరెడ్డి...**



**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి :** డబ్బు అందరికీ ఉంటుంది కానీ దానం చేసే గుణం మాత్రం కొందరికి మాత్రమే ఉంటుంది.తాము కష్టపడి సంపాదించిన దాంట్లో కొంత సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తూ రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాసరెడ్డి అందరి మన్ననలు పొందుతున్నారు.జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు ఇటీవల ఖమ్మం వరద బాధితులకు అండగా నిలిచారు.బుధవారం 16 మంది దివ్యాంగులకు ఉచిత బ్యాటరీ ట్రై సైకిల్లను పంపిణీ చేసి ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాసరెడ్డి మరో సారి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పరుపాటి రాజిరెడ్డి,ఐరెడ్డి వెంకటరెడ్డి, సూరి, సుధాకర్, బిక్షపతి, కోలా అనిల్, గబ్బెట బాబు, గూడెల్లి వెంకటయ్య, బిక్షపతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి**



**తరంగాలు/తొర్రురు:** ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వం లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.బుధవారం తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని రాయపర్తి, పెద్దవంగర, తొర్రురు, మండలాలకు చెందిన అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 54 మంది బాధితులకు మంజురైన 17 లక్షల 21వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి లబ్బిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని అన్నారు..ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు..దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రములో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణం ముందుకు సాగుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్, వివిధ మండల అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

**-వర్ధన్నపేట ఏ.సి.పి నర్సయ్య...**





**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** గణేశ్ నిమజ్జనం సందర్భంగా వర్ధన్నపేట పురపాలక సంఘం పరిధిలో ఉన్న వినాయకులను నిమజ్జనం చేసే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వర్ధన్నపేట ఏ.సి.పి నర్సయ్య అధికారులకు సూచించారు. బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,తహశీల్దార్ విజయ్ సాగర్,మున్సిపల్ కమీషనర్ ఇ. జోనాతో కలిసి వర్ధన్నపేట ఏ.సి.పి నర్సయ్య కోనారెడ్డి చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు.గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలన్నారు.బారికేడ్లు, లైటింగ్, క్రేన్,గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని ఏసీపీ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సిఐ శ్రీనివాసరావు,ఎస్ఐ ప్రవీణ్ కుమార్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రణాళిక రూపొందించండి

**-కేంద్రం నుంచి నిధులకు కృషి చేస్తా**
**-కలెక్టర్ తో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి భేటీ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** ఇటీవల పాలేరు,ఆకేరు,మున్నేరు వరదల ప్రభావానికి గురైన లోతట్టు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో భేటీ అయి సుదీర్ఘంగా చర్చించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (రామంతపూర్) వైస్ చైర్మన్ కూడా అయిన ఎంపీ.. ఆ ప్రఖ్యాత పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది వేతన విరాళ చెక్కును కలెక్టర్ కు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ..వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు, ఇతర అభివృద్ధి పనుల నిర్వహణకు అంచనాల ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇళ్లతో పాటు రైతుల వ్యవసాయ భూములకు కూడా నష్టం వాటిల్లిందని.. దీనిపై గణాంకాలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బాధితులకు పలు రకాలుగా అండగా నిలిచిందని, తాను కేంద్రం నుంచి కూడా నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు కేంద్రియ విద్యాలయం, పాఠశాలల గురించి ఆరా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేంద్రియ విద్యాలయం, ఏకలవ్య పాఠశాలల్లో పరిస్థి తి పై ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఆరా తీశారు. ఇటీవల వరదల ప్రభావం ఏమైనా పడిందా..? అంటూ వివరాలు తెలుసుకున్నారు.ఈ విద్యాలయాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పిద్దామన్నారు. అలాగే..కొత్త రైల్వ్ లైన్ కు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కళాకారులకు ఎన్ఆర్ఐ సతీష్ దర్భ చేయూత

**-25 వేల ఆర్థిక సాయం అయిదు వేల నిత్యావసర సరుకులు పంపిణీ**
**-మానవత్వం చాటుకున్న అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ దంపతులు**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఆపదలో ఆదుకున్న వారే నిజమైన స్నేహితులన్న సామెతకు నిలువుటద్దం ఈ చేయూత. కళాకారులుగా సుపరిచితులై సీనియర్ ఎన్టీఆర్ అభిమానిగా మరణించిన ధరావత్ నరేష్ నాయక్ కుటుంబానికి, అదేవిధంగా యాక్సిడెంట్ జరిగి బ్రెయిన్ సర్జరీ అయిన మరో రచయిత,కళాకారుడు రేలా నాగరాజుకు, మున్నేరు వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన స్టోన్ శిల్పి కళాకారుడు యన్నం ఉమేష్,వారి కుటుంబ సభ్యులకు సీనియర్ ఎన్టీఆర్ అభిమాని ఎన్నారై సతీష్ దర్భ సహకారంతో.. అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ ఆయన సతీమణి శైలజతో కలసి 25వేల రూపాయలు, 5 వేల రూపాయల విలువ గల నిత్యావసర వస్తువులను అందజేశారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆర్గాన్ యాడ్స్ అధినేత దండ లక్ష్మణరావు తో కలిసి అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ మాట్లాడుతూ... కళాకారులుగా కలసి పనిచేసి వారు ఆపదలో ఉన్నప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసిగా ఈ నేల మీద తిరిగాను, ఇక్కడి గాలి, నీరు సేవించాను.నాకు ప్రాణం పోసిన ఈ ప్రాంతం వాసులు ఆపదలో ఉంటే ఎలా మర్చిపోగలనని అన్నారు. మిమిక్రీ కళాకారుడుగా పేదరికం నుండి అనేక కష్టాలు, నష్టాలు చవిచూసి అంతర్జాతీయ స్థాయిలో అమెరికా వెళ్లి మిమిక్రీ కళాకారుడుగా మంచి పేరు తెచ్చుకున్నానన్నారు. అమెరికాలోని 'సతీష్ దబ్బా' ద్వారా సహాయం అందించేందుకు వచ్చానన్నారు.మున్నేరు వరద బీభత్సానికి అనేకమంది నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మేఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో వస్తువులను పంపిణీ చేసి వారికి బిర్యాని ప్యాకెట్లను పంపిణీ చేసి చేయూతను అందించారు.

# తెలంగాణ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ కే





**-రైతాంగ సాయుధ పోరాట యోధుల్ని మరిచి హిందు ముస్లింల పేరుతో బిజెపి రాద్ధాంతం**
**-తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో తక్కళ్లపల్లి**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ పార్టీకే దక్కుతాయని, దానికి పేటెంట్ తామేనని, ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76 వ వారోత్సవాలు బుధవారం వరంగల్ సమీపంలోని బొల్లికుంట సీపీఐ కాలనీ అంబేద్కర్ నగర్ లో ఘనంగా ప్రారంభం అయ్యాయి.ఈ కార్యక్రమానికి సిపిఐ ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ. లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రమహాసభ ఏర్పడి విరోచిత పోరాటాలు చేస్తూ 10లక్షల ఎకరాల భూముల్ని ప్రజలకు పంచడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇంతటి ఘన పోరాటం జరగలేదని, ఇంత పెద్దమొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లాఖాన్ వంటి అనేక మంది పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బిజెపి దొంగ మాటలు మాట్లాడుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని అన్నారు. అసలు బిజెపి ఆనవాళ్లు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని డిమాండ్ చేశారు. పాలకుల తీరు మారనందున సామాజిక, ప్రజా తెలంగాణ కోసం మరో పోరాటానికి యువత సిద్ధంగా ఉండాలని, హిందు, ముస్లిం తగాదాలు పెట్టే వికృత ఆగడాలను ఎదిరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె బాష్ మియా, జిల్లా నాయకులు గన్నారపు రమేష్, బుస్సా రవీందర్, దామెర కృష్ణ, ఓర్సు రాజు, ఎమ్ డి అక్బర్ పాషా, ల్యాదళ్ల శరత్,సుంకరి భవాని, చిట్యాల సువర్ణ,చిరంజీవి, జన్ను రాజు, శంషుద్దీన్, వనం సౌందర్య, ప్రభాకర్, రమేష్,ఎడ్ల రాజు, శ్రీను, కిరణ్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**

# అక్రమ కట్టడాలు కూల్చివేత...





**-అనుమతుల్లేని నిర్మాణాలపై రెవెన్యూ అధికారుల నజర్..**
**-ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దు...**
**-వర్ధన్నపేట తహశీల్దార్ విజయ్ సాగర్**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలో అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు కొరడా జులుపించారు. బుధవారం అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాల కూల్చివేతపై అధికారులు అప్రమత్తమయ్యారు. వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో అక్రమంగా నిర్మించిన 6 ఇళ్ల నిర్మాణాలను కూల్చివేశారు. 32 సర్వే నెంబర్లోని అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఆ నిర్మాణాలకు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేదని,ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని వర్ధన్నపేట తహశీల్దార్ విజయ్ సాగర్ తేల్చి చెప్పారు.అక్రమ నిర్మాణాలు కూల్చే క్రమంలో అధికారులకు, ఇళ్లులు కోల్పోయిన వారి మధ్య స్వల్పంగా వాగ్వాదం జరిగింది. అక్రమ నిర్మాణాల పేరుతో కట్టిన ఇళ్లను కూల్చే ముందు, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, తమ ఇండ్లను ఎలా కూల్చి వేస్తారని అధికారులను నిలదీశారు. రెవెన్యూ అధికారులు పోలీసు అధికారుల సహకారంతోనే ఈ కార్యచరణను కొనసాగించారు తప్ప, నేరుగా రెవెన్యూ అధికారులే వస్తే, కూల్చివేత కార్యచరణను కచ్చితంగా ఆ ఇల్లులకు చెందినవారు అడ్డుకునే అవకాశం కనిపిస్తోంది. హైదరాబాద్, వరంగల్ వంటి నగరాల్లో ప్రారంభించిన కూల్చివేత కార్యక్రమం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు సమీపించింది.

## అన్ని దానాల్లోకెళ్ళ
# అన్నదానం మిన్న

**- బిఆర్ఎస్ జిల్లా నాయకులు సుధీర్ రెడ్డి**



**తరంగాలు ప్రతినిధి /రాయపర్తి:**
అన్ని దానాల్లోకెళ్ల అన్నదానం మిన్న, అన్నం పరబ్రహ్మ స్వరూపమని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జేతురాం తండా గణపతి నవరాత్రి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన దాత వేణుగోపాల్ తో కలిసి నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ భగవంతుని దయవల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులందరికీ పంటలు బాగా పండి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. గణపతి పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం చేసిన దాత వేణుగోపాల్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ జాటోత్ అనిల్, బద్రు, మురళి, నాయకులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల వల్ల కలిగిన నష్ట వివరాలను వెంటనే సమర్పించండి

**-సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను వెంటనే సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో భారీ వర్షాల వలన కలిగిన నష్టం అంచనాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులను భారీ వర్షాల వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాకు రూ.3 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.వర్షాల వల్ల కలిగిన నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులను వినియోగించనున్నట్లు పేర్కొన్నారు.సంబంధిత శాఖల అధికారులు జరిగిన నష్టం వివరాలు, ఏ ఏ పనులకు ఎన్ని నిధులు అవసరమో తగిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కోరారు.నష్టం జరిగిన ప్రాంతాలలో త్వరగా పనులను ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య,డీఈవో వాసంతి,జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి వెంకట్ నారాయణ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ రాజయ్య,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో పిడిఎస్ రైస్ అక్రమ రవాణా గుట్టురట్టు: నలుగురు అరెస్టు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ: పిడిఎస్ రైస్ అక్రమ రవాణా గుట్టు రట్టు చేస్తూ మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మిర్యాలగూడకు చెందిన ఖాజా మొయినిద్దీన్ అనే వ్యక్తి ఆధ్వర్యంలో, డ్రైవర్ ఆంగోతు హరి సహకారంతో అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాన్ని ఉపయోగించి రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం లభించడంతో పోలీసులు రంగంలోకి దిగారు.మొయినిద్దీన్ గత కొంతకాలంగా మిర్యాలగూడలో రేషన్ బియ్యం సేకరించి, ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాకు చెందిన కల్లూరి లింగయ్య, మండపాటి నరసింహారావు, బొమ్మిరెడ్డి రమేష్ సహకారంతో గూడూరుకు పంపిస్తూ ఉంటాడని గుర్తించారు. గూడూరు నుండి కొప్పుల అప్పారావు సమర్పణలో, అక్రమ రవాణా సదరు రైస్ ను కాకినాడ పోర్ట్ వరకు తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఈ ఆపరేషన్‌లో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు నేతృత్వంలో, టూ టౌన్ సీఐ నాగార్జున, పోలీసులు డ్రైవర్ ఆంగోతు హరి, బొమ్మిరెడ్డి రమేష్, కొప్పుల అప్పారావును అరెస్టు చేశారు. వారి నుండి 48 బియ్యం బస్తాలు (24 క్వింటాళు ) స్వాధీనం చేసుకోవడంతో పాటు వాహనాన్ని కూడా సీజ్ చేశారు. నిందితులను జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించారు.
ఇట్లు, ఇన్స్పెక్టర్, టూ టౌన్

## దొంగల ముఠాలో మామూలోళ్లు కాదు
# ఏకంగా థర్మల్ పవర్ ప్లాంట్ కే కన్నం





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ గత కొంత కాలంగా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ సంస్థ అయినటువంటి బీహెచ్ఈఎల్ కంపెనీకి చెందిన స్టోర్ యార్డ్ నుండి కాపర్ వస్తువుల దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల అరెస్టు చేయబడినది.గత కొంత కాలంగా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ శివారులో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వై టి పి ఎస్) నుండి దాని పరిసర గ్రామాలైన తాళ్ళవీరప్పగూడెం, సాత్ తండ, దుబ్బతండ గ్రామాలకు చెందిన వ్యక్తులు వై టి పి ఎస్ లోకి అక్రమంగా ప్రవేశించి, స్టోర్ యార్డ్ లో అన్‌లోడ్ చేసిన కాపర్ వస్తువులను దొంగిలించి, వాటిని తమ క్యాంపర్ వాహనాల ద్వారా మిర్యాలగూడ లోని పాత ఇనుము షాపులలో అమ్ముతూ, సొమ్ము చేసుకుంటున్న ముఠాను నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో, మిర్యాలగూడ 2-టౌన్ సీఐ పి.నాగార్జున ఆధ్వర్యంలో వాడపల్లి ఎస్సై, మిర్యాలగూడ 2-టౌన్ ఎస్సై మరియు వారి సిబ్బంది నేరస్తులను పట్టుకొని, ఇకముందు ఇలాంటి చర్యలకు పాల్పడకుండా వారిని అరెస్టు చేసి పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచినారు. నల్గొండ జిల్లాలో నేరాలు చేస్తే పోలీసులకు పట్టుబడతామనే భయం నేరస్తులకు కలిగించడంలో పోలీసులు విజయం సాధించారు.

**నేరస్తుల వివరాలు:**
1. మేకల శ్రీను తండ్రి సైదయ్య, వయసు: 49 సంవత్సరాలు, కులం: మున్నూరుకాపు, వృత్తి: పాత ఇనుము వ్యాపారం, నివాసం: మిర్యాలగూడ పట్టణం.
2. పెండెం భాస్కర్ తండ్రి వెంకటేశ్వర్లు, వయసు: 29 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: బెల్ట్ షాప్, నివాసం: తాళ్ళవీరప్పగూడెం గ్రామం, దామరచర్ల మండలం. 3. గూగులోతు రఘు తండ్రి సైదా, వయసు: 33 సంవత్సరాలు, కులం: ఎస్టీ లంబాడ, వృత్తి: వ్యవసాయం, నివాసం: సాత్ తండ, వీర్లపాలెం గ్రామం, దామరచర్ల మండలం. 4. కొర్ర శివ తండ్రి హనుమ, వయసు: 25 సంవత్సరాలు, కులం: ఎస్టీ లంబాడ, వృత్తి: కూలీ, నివాసం: దుబ్బతండ, వీర్లపాలెం గ్రామం, దామరచర్ల మండలం. 5. చెన్నబోయిన నాగయ్య తండ్రి సైదులు, వయసు: 30 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: కిరాణా షాప్, నివాసం: తాళ్ళవీరప్పగూడెం గ్రామం, దామరచర్ల మండలం. 6. గూగులోతు రాముడు తండ్రి సైదా, వయసు: 29 సంవత్సరాలు, కులం: ఎస్టీ లంబాడ, వృత్తి: వ్యవసాయం, నివాసం: సాత్ తండ, వీర్లపాలెం గ్రామం, దామరచర్ల మండలం. 7. బత్తుల జానకిరాములు తండ్రి నాగేశ్వర రావు, వయసు: 34 సంవత్సరాలు, కులం: మున్నూరుకాపు, వృత్తి: పాత ఇనుము వ్యాపారం, నివాసం: మిర్యాలగూడ పట్టణం.
8. పగడాల బాలరాజు తండ్రి జానకిరాములు, వయసు: 31 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, వృత్తి: పాత ఇనుము వ్యాపారం, నివాసం: మిర్యాలగూడ పట్టణం.

**నేర స్థితి:**
పైన చూపబడిన మొదటి ఐదుగురు నేరస్తులు వై టి పి ఎస్ ప్రక్కన ఉన్న వాగు వద్ద రాత్రి సమయంలో లోపలికి ప్రవేశించి బీహెచ్ఈఎల్ కంపెనీకి చెందిన స్టోర్ యార్డ్ వద్ద సెక్యూరిటీ సిబ్బంది లేని సమయాన్ని చూసి స్టోర్ యార్డ్ లోని కాపర్ వస్తువులను దొంగిలించారు. అట్టి వస్తువులను నిర్మానుష్య ప్రాంతాలలో పోగు చేసి, తమ క్యాంపర్ వాహనాల్లో లోడ్ చేసి, మిర్యాలగూడకు చెందిన పాత ఇనుము వ్యాపారులకు అమ్మేవారు.తేదీ 11-09-2024 ఉదయం పోలీసులకు నమ్మదగిన సమాచారం రావడంతో మిర్యాలగూడ 2-టౌన్ సీఐ పి నాగార్జున, మిర్యాలగూడ రూరల్ సీఐ కె. వీరబాబు తమ సిబ్బందితో కలసి పగడాల బాలరాజు యొక్క పాత ఇనుము షాప్ వద్ద నేరస్తులను పట్టుకొని అరెస్టు చేశారు.

**స్వాధీన సొత్తు వివరాలు:**
1. నికర నగదు: ?26,00,000
2. (02) మహీంద్ర క్యాంపర్ వాహనాలు

**కేసు వివరాలు:**
1. నెం. 221/2024 యూ/యస్ 303(2), 317 (3) బి ఎన్ పి యస్ పి యస్ మిర్యాలగూడ-II-(టి)
2. సి ఆర్. నెం. 98/2024 యూ యస్ 379 ఐపిసి, పి యస్ వాడపల్లి
3. సి నెం. నెం. 168/2022 యూ/యస్ 379 ఐపిసి పి యస్ మిర్యాలగూడ-I-(టి)

**అభినందనలు:**
ఈదొంగతనాలకేసు దర్యాప్తు, నేరస్తుల పట్టుబడినందుకు మిర్యాలగూడ 2-టౌన్ సీఐ పి నాగార్జున, మిర్యాలగూడ రూరల్ సీఐ కె వీరబాబు, సిసిఎస్ సీఐ జితేందర్ రెడ్డి మరియు సిబ్బంది అయిన హెచ్ సి విష్ణు వర్ధన్ గిరి, పుష్పా గిరి, వహీద్ పాషా, మిర్యాలగూడ 2-టౌన్ ఎస్సై వాడపల్లి ఎస్సై లను అభినందించారు.

## గణపతి మండపల్లో ప్రత్యేక పూజలు చేసిన నాయిని నీలిమ



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
మహానగరంలో ఎంతో కనుల పండుగగా భక్తి శ్రద్దలతో సాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ధర్మపత్ని నాయిని నీలిమా రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ 30 వ డివిజన్ బాలసముద్రం కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొంత సుజాత సారంగం ఆధ్వర్యంలో ,5 వ డివిజన్ విఘ్నేశ్వర యూత్ గజానన మండలి పశ్చిమ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కోడిపాక గణేష్ ఆధ్వర్యంలో కొత్తూరు జెండా,సుభాష్ నగర్,29వ డివిజన్ రామన్నపేట గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి పూర్ణ ఆధ్వర్యంలో 51వ సంవత్సరం సందర్భంగా వినాయక మండపాలలో పాల్గొని గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం చేశారు అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో ప్రజలతో మమేకమవుతూ వడ్డించారు.ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షులు స్రవంతి ఆయా డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,భక్తులు పాల్గొన్నారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులను వేగవంతం చేస్తాం

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిపై సమీక్ష జరిగింది. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరయ్యారు.అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ 2వ యూనిట్ సమకాలీకరణ జరిగింది. మీడియా సమావేశంలో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క "యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పనులను వేగవంతం చేసి, అన్ని యూనిట్లను పూర్తి స్థాయిలో ప్రారంభిస్తాం" అని హామీ ఇచ్చారు. గత పాలకుల చేసిన పొరపాట్లను పునరావృతం కాకుండా, ప్రణాళికాబద్ధంగా పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు.పవర్ ప్లాంట్ పరిసర గ్రామాలలో భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు పూర్తిస్థాయి న్యాయం చేస్తామన్నారు. స్థానిక శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో రైతులను గుర్తించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ కుల గణన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని హైకోర్టు తీర్పు

**-బీసీ సంఘాలు హర్షం**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ పట్టణంలో బీసీ సంఘాలు హైకోర్టు ఇచ్చిన తీర్పును హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించాయి. హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ కుల గణన తర్వాతే నిర్వహించాలని తీర్పు ఇవ్వడం పట్ల బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కాలేజీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహం వరకు ప్రదర్శన చేశారు.బీసీల ఐక్యతపై పిలుపుఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత మాట్లాడుతూ, "బీసీలందరూ ఐక్యంగా నిలబడి తమ హక్కులను సాధించుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయించాలని" విజ్ఞప్తి చేశారు. బీసీల ఐక్యతతోనే తమ హక్కులు సాధించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.

బీసీ నాయకుల కీలక పాత్ర

ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్లు దాశరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కోల సైదులు, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు సిరిసినగండ్ల ఈశ్వర చారి, సిహెచ్ వెంకటేశ్వర్లు యాదవ్, సురేష్ యాదవ్, బీరప్ప, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు ఆధారంగా వెంటనే కుల గణన ప్రారంభించాలి

**-హైకోర్టు తీర్పుతో బీసీలకు న్యాయం**
**-ఈ విజయం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సాధించినదే**
**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
హైకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బీసీ కుల గణన పై రోడ్ మ్యాప్ ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని కోరారు. హైకోర్టులో సుదీర్ఘ వాదన తర్వాత బీసీల పక్షాన న్యాయం,ధర్మం ఉందని గ్రహించి కులగణన నిర్వహించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడంపై వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కులగణన చేపట్టాలని న్యాయపోరాటం చేశామన్నారు. హైకోర్టులో బీసీలకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం కలిగిందన్నారు.బీసీ సంక్షేమ సంఘం తరఫున వాదించిన హైకోర్ట్ అడ్వకేట్లకు ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతిపక్ష పార్టీల మాయ మాటలు నమ్మిఆందోళన చెందొద్దు .

**-అర్హులైన రైతులందరికి ఖచ్చితంగా రుణమాఫీ జరిగి తీరుతుంది....**
**-ప్రతిపక్ష పార్టీల మాయ మాటలు నమ్మి,ఆందోళన చెందొద్దు ....**
**-చిల్పూర్ మండల పరిధిలో త్వరలో నే కొత్త బ్రాంచ్ ఏర్పాటుకు కృషి చేస్తా....**
**-రుణమాఫీ కానీ రైతులకుభరోసా కల్పించిన**
**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి...**



తరంగాలు ప్రతినిధి/ హనుమకొండ :
అర్హత కలిగిన రైతులందరికి ఖచ్చితంగా రుణమాఫీ జరిగి తీరుతుందని,ప్రతిపక్ష పార్టీల మాయ మాటలు నమ్మి రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు హామీ ఇచ్చారు.చిల్పూర్ మండలం మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ లోని చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఎమ్మెల్యేను బుధవారం కలిశారు.బ్యాంక్ అధికారుల తప్పిదాల వల్ల చాలా మంది అర్హత కలిగిన రైతులకు సైతం రుణమాఫీ కాలేదని రైతులు వివరించారు.వారి సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే త్వరలోనే మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... చిల్పూర్ మండలం మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ లోని రైతులకు రుణమాఫీ జరగకపోవడానికి బ్యాంక్ అధికారుల తప్పిదాలే కారణమని అన్నారు. ఇండియన్ బ్యాంక్ ఖాతా దారుల అవసరలకు తగ్గట్లుగా ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని వెల్లడించారు. ఖచ్చితంగా అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. రుణమాఫీ కానీ రైతులు వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే 18వేల కోట్లు రుణమాఫీ చేసామని, ఇంకా 12వేల కోట్ల రుణమాఫీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని అన్నారు. అదేవిదంగా 2లక్షల పైన ఉన్న రైతులకు కూడా 2లక్షల వరకు రుణమాఫీ జరిగే విధంగా మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు వివరించారు. అర్హత ఉండి రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. త్వరలోనే చిల్పూర్ మండల పరిధిలో స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా నుండి కొత్త బ్రాంచ్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తాని భరోసా ఇచ్చారు. అయితే దానికి కొంత సమయం పడుతుందని దానికి మీరందరి సహకారం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తుకు బాటలు

**విద్యార్థులు నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలి**
**-ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది, ఆదర్శనీయమైనది**
**-చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు గత 20 ఏండ్లకు పైగా పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న హమీద్ షేక్ సేవలు నిరూపమానం**
**-వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం**
**-డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేస్తారని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అభిప్రాయపడ్డారు. టీచర్స్ మార్గదర్శనం మేరకు విద్యార్థులు నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని అభిలషించించారు. ఉపాధ్యాయ దినోత్సవం- సెప్టెంబర్ 5 సందర్భంగా నల్లగొండ జిల్లా ప్రఖ్యాత స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్,సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులను ఘనంగా సత్కరించి బహుమతులు ప్రదానం చేసిన కార్యక్రమంలో డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడారు. చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు గత 20 ఏండ్లకు పైగా పోటీ పరీక్షలను నిర్వహిస్తున్న హమీద్ షేక్ సేవలు నిరూపమానమైనవని అభినందించారు. నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొని నిల్చోవాలంటే విద్యార్థుల్లో ప్రేరణ అత్యవసరమని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వ్యాసరచన పోటీల్లో పాల్గొనడం ద్వారా లేఖనా సామర్థ్యాలు వృద్ధి చెందుతాయని సూచించారు. గత 20 ఏండ్ల నుంచి 20 వేలకు పైగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన మిత్రులు హమీద్ షేక్ ను ఈ సందర్భంగా మరోసారి అభినందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులను బాధ్యతయుత భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే అని డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని సామాజిక మాధ్యమాల వైపునకు మళ్లించకుండా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని కోరారు. వ్యాసరచన పోటీల్లో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని అబీన ముస్కాన్ ప్రథమ స్థానంలో, ఆదిత్య హై స్కూల్ కు చెందిన 7వ తరగతి విద్యార్థిని జె.భవ్య ద్వితీయ స్థానంలో, అభ్యాస్ టెక్నో స్కూల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎల్.అక్షత తృతీయ స్థానంలో నిలిచారు. వీరితో పాటు కైరలి స్కూల్ కు చెందిన ఏడో తరగతి విద్యార్థి ఎ.అలెక్ తేజ్ కన్సోలేషన్ బహుమతికి ఎంపికయ్యారు. వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులను జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ చేతుల మీదుగా జ్ఞాపికలు, పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ పోగుల సందీప్, నాగరాజు, సైదులు, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన రెవిన్యూ చట్టం రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలి

**-తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
నూతన రెవిన్యూ చట్టం 2024 రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలి అని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ని కలిసి మెమోరండం ఇచ్చిన సందర్భంగా తెలంగాణ రైతు సంఘం సలహాదారుడు డాక్టర్ వీరస్వామి,రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా నూతన రెవిన్యూ చట్టం 2024 తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో రైతుల భూమి రికార్డు సమస్యలు గురించి గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న రైతాంగాన్ని అదేవిధంగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిని సవరించి భూమి మోకా మీద ఉన్న యజమాన్యం ను గుర్తించి అదేవిధంగా సాదా బైనామాలోని అనేకమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని తక్షణం రైతు భూమి సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిని ఈ సందర్భంగా కోరుతూ మెమోరాండం ఇచ్చారు.తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ తరపున నూతన ఆర్ఓఆర్ చట్టంలో రైతులకు ఉపయోగపడే విధంగా జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ చేసే విధంగా ఈ నిర్ణయాలను సమర్పించడం జరిగింది.ధరణి పోర్టల్ ను సవరణ చెయ్యాలి,సాదా బైనామా ను అమలు చేయాలి,ప్రతి గ్రామానికి రెవెన్యూ ఉద్యోగిని నియమించాలి, రికార్డును భద్రత పరుస్తూ ప్రతి సంవత్సరం జమాబంది చేయాలి,రాష్ట్రవ్యాప్తంగా సర్వే నెంబర్ను యూనిట్ గా తీసుకొని భూములు సర్వే చేయాలి,రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుకింగ్ చేసుకునే ముందే ఏదైనా లోపాలు ఉంటే రూపాయలు కట్ కాకముందే కంప్యూట లోదీనిని అభ్యంతరాన్ని చూపాలి,రైతులు బ్యాంకర్ల వద్ద రుణం పొందినప్పుడు బ్యాంకు వారు 1 మాత్రమే పరిగణంలోకి తీసుకోవాలి పాస్ పుస్తకం తీసుకోకూడదు,పహాని లో కాస్తు కాలాన్ని ఉండే విధంగా చూడాలని పై అంశాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసే విధంగా జిల్లా అదనపు కలెక్టర్ కు తెలంగాణ రైతు సంఘం కమిటీ తరపున మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఐతం నాగేష్ ఏ ఐ కే ఎఫ్ జిల్లా నాయకుడు తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుడు జెండా అంబయ కోశాధికారి సిర్ల రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు ఎల్లయ్య ఇంకా ఇతరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

**-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



యాచారం తరంగాలు
ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం లోని మంథన్ గౌరెల్లి, కొత్తపల్లి, మేడి పల్లి, ధర్మన్న గూడ గ్రామాలకు సంబందించిన పలువురి లబ్ది దారులకు సుమారు 2 లక్షల 38 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పంపిణీ చేయడం జరిగింది . ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో నియోజక వర్గానికి చెందిన జిల్లా, బ్లాక్, మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.